


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 235 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 22 ఆగస్టు 2025 | వెల : 2-00

## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ



- రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు.
- ఇది కుటుంబ అభద్రతాభావం అయి ఉండొచ్చు
- యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ

3

## 'ఓట్ల చోరీ'తో ఫలితాలు తారుమారు

- ఎన్నికల సంఘంతో కాషాయ పార్టీ కుమ్మక్కై ఓట్ల అవకతవకలకు పాల్పడేందుకు అనుమతించబోం
- ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట ఓట్ల చోరీకి కాషాయ పార్టీ యత్నిస్తోంది



3




## బ్యాంకులపై.. భారీగా ఫిర్యాదులు!

- సేవల్లో వైఫల్యంపై పెరుగుతున్న కంప్లెయింట్లు
- సామాజిక మాధ్యమాల్లోనూ కస్టమర్ల ఏకరువు
- అంబుడ్స్‌మన్ కూవెల్లువెత్తుతున్న విన్నపాలు

# డీఎస్సీ మెరిట్ జాబితా నేడే

### అధికారిక వెబ్‌సైట్లలోనే సమాచారం పొందాలి
### వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్లు అందిస్తాం
### వెరిఫికేషన్‌కు ముందు సర్టిఫికెట్ల అప్‌లోడ్ తప్పనిసరి
### మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి వెల్లడి



అమరావతి, స్వర్ణసాగరం

మెగా డీఎస్సీ మెరిట్ జాబితాను శుక్రవారం విడుదల చేయనున్నారు. డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారుల వెబ్‌సైట్‌లో ఈ జాబితాలను అందుబాటులో ఉంచనున్నట్లు డీఎస్సీ-2025 కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి వెల్లడించారు. అభ్యర్థులు ఈవెబ్‌సైట్‌ల నుంచి మాత్రమే సమాచారం పొందాలని సూచించారు. దళారుల మాటలు, తప్పుడు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని అభ్యర్థులకు సూచించారు. మెగా డీఎస్సీ పరీక్షలను షెడ్యూలు ప్రకారం, సాంకేతిక భద్రతతో, పారదర్శకంగా, పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. తర్వాత టెట్ మార్కులను సరిచేసుకో వడానికి అభ్యర్థులకు తగిన సమయం ఇచ్చామని, అభ్యర్థుల స్కోర్ కార్డులు - మిగతా2లో

# ఏడుగురు ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయలేరా

- సానుకూలతలన్నిటినీ వెనక్కి నెట్టేలా
- మన ఎమ్మెల్యేల వివాదాలపై చర్చ
- ఇది చాలా ప్రమాదకర సంకేతం..
- క్యాబినెట్ భేటీకి ముందు మంత్రులతో లోకేశ్



అమరావతి, స్వర్ణసాగరం

క్యాబినెట్ భేటీకి ముందు ఉండవల్లిలోని సీఎం నివాసంలో మంత్రి లోకేశ్ ఏర్పాటు చేసిన బ్రేక్ ఫాస్ట్ భేటీలోనూ ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై చర్చ జరిగింది. ఇన్‌చార్జి మంత్రులు తమ పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయలేకపోతే ఎలాగని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. 'ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై సీఎం చాలా సీరియస్ సగా ఉన్నారు. గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలను కట్టడి చేయాల్సిన బాధ్యత పూర్తిగా ఇన్‌చార్జి మంత్రులపైనే ఉంది. స్త్రీశక్తి పథకానికి ఆడపడుచుల నుంచి అద్భుత స్పందన వచ్చింది. తల్లికి వందనంపై కూడా పాజిటివ్ రిపోర్టులు ఉన్నాయి. అన్నదాత సుఖీభవపై రైతుల్లో ఆనందం కనిపిస్తోంది. పులివెందులలో కూడా టీడీపీ గెలిచిందన్న విషయం ప్రజల్లోకి వెళ్లింది. ఈ సానుకూలతలన్నిటినీ వెనక్కినెట్టేసేలా రాష్ట్రమంతా మన ఎమ్మెల్యేల వివాదాలపైనే చర్చ జరుగుతుండడం చాలా ప్రమాదకర సంకేతం. వారు చేసే పనులకు పార్టీ మూల్యం చెల్లించాల్సి వస్తోంది.

- మిగతా2లో



## సింహం ఎప్పటికీ సింహమే

- పవర్‌ఫుల్ డైలాగ్‌తో.. పొత్తుపై విజయ్ క్లారిటీ
- వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదు
- ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు
- మాది స్వార్థపూరిత కూటమి కాదు.. ఆత్మగౌరవ కూటమి
- బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు.. ఎనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు

3

# నాలా చట్టం రద్దు



- మూసాయిదాకు మంత్రివర్గ ఆమోదం
- పట్టణాల అభివృద్ధికి ఛార్జీల వసూళ్లు
- ఆ నిధితో పట్టణాల్లో రోడ్లు, ఫ్లైఓవర్ల నిర్మాణం
- పర్యాటక ప్రాజెక్టులు గడువులోగా పూర్తి చేయాల్సిందే
- లేకుంటే భూకేటాయింపులు రద్దు
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

అమరావతి, స్వర్ణసాగరం

రాష్ట్రంలో నాలా చట్టం రద్దు ముసాయిదా బిల్లును మంత్రిమండలి ఆమోదించింది. ఈ చట్టం రద్దు నేపథ్యంలో మరిన్ని పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ చట్టాలకు సవరణలు చేసేందుకు నిర్ణయించింది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు మళ్లించే విధానంలో ఏక రూప ప్రక్రియను తీసుకురానున్నారు. పట్టణాభివృద్ధి సంస్థల్లో ఎక్స్‌టర్నల్ డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేస్తారు. అలా వచ్చే మొత్తాన్ని ఆయా ప్రాంతాల్లో పెద్ద పెద్ద రోడ్లు, ఫ్లై ఓవర్లు, ప్రాంతీయ పార్కులు, ఇతర నగర సౌకర్యాలు కల్పించేందుకు ఖర్చు చేస్తారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994లోని సబ్ సెక్షన్ 3లో సబ్ సెక్షన్ 60 కింద అదనంగా మరో క్లాజ్ చేరుస్తూ ఆర్డినెన్స్ రూపొందించేందుకు మంత్రిమండలి ఆమోదం తెలియజేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మంత్రివర్గ నిర్ణయాలను సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విలేకర్లకు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి భూములు కేటాయించే విధానాల్ని - మిగతా2లో




## పెట్రోల్, డీజిల్ ధరల భారం ప్రజలపై పడనివ్వం

- ప్రజలకు అందుబాటు ధరల్లో ఇంధనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- అంతర్జాతీయంగా ధరలు పెరిగినా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయి
- ఎక్సైజ్ సుంకం తగ్గింపుతో వినియోగదారులకు ఊరట కల్పించాం
- ఇథనాల్ మిశ్రమంతో రైతులకు రూ.1.25 లక్షల కోట్లకు పైగా చెల్లింపులు
- విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తూ ఇంధన భద్రతకు చర్యలు

5లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# సింహం ఎప్పటికీ సింహమే.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోటీలో పొత్తు అంశంపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదని.. టీవీకే సింగిల్‌గానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారాయన. గురువారం సాయంత్రం మధురై పరపతిలో జరిగిన మానాడు వేదికగా.. నాలుగు లక్షల మంది అభిమానులు,పార్టీ కార్యకర్తల కోలాహలం నడుమ విజయ్ ప్రసంగించారు. టీవీకే భావజాల శత్రువు బీజేపీ రాజకీయ విరోధి డీఎంకే ఇందులో.. ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు. మాది స్వార్థపూరిత కూటమి కాదు. ఆత్మగౌరవ కూటమి. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు, తమ పార్టీ కి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నాయి. ఆరెస్సెస్ ముందు మనం ఎందుకు తలవంచాలి?. తమిళ అస్తిత్వాన్ని ప్రతిపక్షాలు తగ్గిస్తున్నాయి. కులం కాదు.. మతం కాదు.. తమిళుడికే టీవీకే తరఫున ప్రాధాన్యం ఇస్తాం. కచ్చతీవులకు శ్రీలంక నుంచి స్వేచ్ఛ కల్పిస్తాం. తమిళ జాలర్లకు అప్పగిస్తాం. నీట్ రద్దు కోసం పోరాటం చేస్తాం.



రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ ఢిల్లీలో రహస్య సమావేశాలు జరుపుతున్నారు. ఆయన పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. టీవీకే తరఫున రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపును తడతామన్నారు. తనను ఎంత విమర్శిస్తే అంత ఎదుగుతానని వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్నారు. ఈ క్రమంలో.. తాను మధురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అడవిలో సింహం అనేది ప్రత్యేకమైంది. అది గర్జిస్తే.. ఎనిమిది కిలోమీటర్ల దాకా వినిపిస్తుంది. అలాంటి సింహమే వేటాడేది. అడవిలో గుంటనక్కలెన్నో ఉంటాయి. కానీ, సింహం ఒక్కటే ఉంటుంది. అదే అడవికి రారాజు. సింహం ఎప్పటికీ సింహమే. ఇదే మన డిక్లరేషన్ అని సింగిల్ పోటీని మరోసారి విజయ్ ధృవీకరించారు. నా ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత చాలా విమర్శలు వచ్చాయి. కానీ నేనేంటో మీకు బాగా తెలుసు. నేను వాటిని సీరియస్‌గా తీసుకోను. నేను తమిళనాడు ప్రజల మాట మాత్రమే వింటాను. చిన్న నవ్వుతో విమర్శలను పక్కన పెడతాను. మా స్వరం ఆపలేని స్వరం.. మా శక్తి ఆపలేని శక్తి. రాజకీయాల్లోకి రాక ముందు.. నేను రాజకీయాలకు రాలేనన్నారు. పార్టీ స్థాపించినప్పుడు, అది సరిపోదు, ప్రజలు ఓటు వేయరని అన్నారని విజయ్ గుర్తు చేసుకున్నారు. మదురైకి వచ్చినప్పుడు నాకు అలంగానల్లూరు జల్లికట్టు, మదురై మీనాక్షి అమ్మన్ గుర్తుకొస్తారు. ఈ గడ్డకు చెందిన కెప్టెన్ విజయకాంత్‌తో అనేక అనుభవాలు నాకున్నాయి. 1967, 1977 ఎన్నికల ఫలితాలు 2026లో పునరావృతం అవుతాయి. టీవీకే ఆ చరిత్రను తిరిగి రాస్తుంది అని విజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# మన రాకెట్‌లో.. మన వ్యోమగామి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా ఇండియాలో టూర్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన వచ్చిన ఆయన.. ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మనదేశ వ్యోమనౌకలో, మన దేశ రాకెట్ ద్వారా.. మన దేశ వ్యోమగామి.. అంతరిక్షంలోకి వెళ్లనున్నట్లు శుక్లా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిదని, అక్కడ ఎంతో నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తున్నదన్నారు. 1984లో ఆస్ట్రోనాట్ రాకేశ్ శర్మ చెప్పినట్లు సారే జహాసే అచ్చా అన్న రీతిలోనే ఇండియా ఇప్పటికీ ఉన్నట్లు శుక్లా తెలిపారు.

ఆక్సియం-4 మిషన్‌కు చెందిన ఫాల్కన్9 రాకెట్‌లో ప్రయాణించినట్లు శుభాంశు శుక్లా చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడించారు. అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి అని తెలిపారు. ఈ మిషన్‌లో తాను మిషన్ పైలట్‌గా చేసినట్లు చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో మొత్తం నాలుగు సీట్లు ఉంటాయన్నారు. మిషన్‌కు పైలట్ కావడం వల్ల.. కమాండర్‌తో పని చేయాల్సి ఉంటుందని, ఆ తర్వాత క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుందన్నారు. భారతీయ పరిశోధకులు అభివృద్ధి చేసిన ప్రయోగాలను అక్కడ పర్ఫార్మ్ చేయాల్సి వచ్చిందన్నారు. స్టెమ్ డెమోలు, ఫోటోలు తీయడం, వీడియోలు తీయడం కూడా చేసినట్లు తెలిపారు. శిక్షణ పొందిన దాని కన్నా ఎక్కువగా మానవ అంతరిక్ష మిషన్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తుందన్నారు. ఆ



మిషన్‌లో భాగం కావడం వల్ల వచ్చే జ్ఞానం వెలకట్టలేనిదన్నారు. గత కొంత కాలం సేకరిస్తున్న సమాచారం .. మన దేశం చేపట్టే అంతరిక్ష ప్రయోగాలకు ఉపయుక్తంగా ఉంటుందని శుక్లా పేర్కొన్నారు. గగన్‌యాన్‌తో పాటు భారతీయ అంతరిక్ష కేంద్రం ప్రాజెక్టులో తన అభవనం కీలకం కానున్నట్లు చెప్పారు.తొందరలోనే మన క్యాప్సూల్ నుంచి మన రాకెట్ ద్వారా మన దేశ వ్యోమగామి అంతరిక్షం వెళ్తారన్నారు. గ్రౌండ్‌లో పనిచేసిన అనుభం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. అంతరిక్ష ప్రయాణ సమయంలో మానవ శరీరం చాలా మార్పులకు లోనవుతుందన్నారు. 20 రోజుల పాటు అంతరిక్షంలో ఉంటే, అప్పుడు శరీరాన్ని ఎలా గురుత్వాకర్షణలో ఉంచాలన్న విషయాన్ని మరిచిపోతుందన్నారు.

# కొంప ముంచింది ఆ ఇద్దరే..
# 30 రోజులు జైల్లో ఉంటే నేతల పదవి ఊస్టింగ్..

**న్యూఢిల్లీ:** తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ ఏకధాటిగా 30 రోజులుగా కస్టడీలో గడుపుతున్న ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి, కేంద్ర రాష్ట్రమంత్రులను పదవి నుంచి తొలగించేలా కేంద్రం మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్రం ఈ వివాదాస్పద బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు ఇద్దరు నేతలు కారణమని తెలుస్తోంది. ఇంతకీ ఎవరా ఇద్దరు? వాళ్లు ఏం నేరం చేశారు. గతేడాది ఢిల్లీ సీఎంగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ మద్యం పాలసీ కేసులో జైలు శిక్షను అనుభవించారు. జైలు నుంచి పరిపాలన కొనసాగించారు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓటమి సంగతి అటుంచితే.. లిక్కర్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ రాజీనామా చేయకపోవడంతో,తీవ్రమైన నేరాలకు పాల్పడి నెలకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్న ప్రజాప్రతినిధుల్ని పదవుల్ని తొలగించేలా కేంద్రం చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని ప్రభుత్వ ఉన్నత వర్గాలు తెలిపాయి. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ గతేడాది జూన్‌లో అరెస్టయ్యారు.జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జైలు శిక్షను అనుభవించారు. జైలు శిక్షను అనుభవించే సమయం లో సీఎం పదవికి రాజీనామా చేయలేదు.ఆ సమయంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం భావించింది. కానీ ఆ



సమయంలో చట్టాన్ని ప్రవేశపెడితే ప్రతిపక్షాలపై కేంద్రం ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని అపవాదు వస్తుందనే ఉద్దేశ్యంతో వేచి చూసి ధోరణిని అవలంభించింది. కొంత కాలం తర్వాత జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓడిపోవడంతో వివాదాస్పద చట్టం మరుగున పడింది. మళ్లీ ఇన్నాళ్లకు అదే చట్టాన్ని అమలు చేసేలా లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టింది కేంద్రం కేంద్రం ఈ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రేరేపించిన మరో కేసు తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ కేసు. డీఎంకే పార్టీలో నాలుగు సార్లు సెంథిల్ బాలాజీ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళనాడు మాజీ రవాణాశాఖ మంత్రి, ఉద్యోగాల పేరుతో లంచాలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది. 2023లో ఆయనను అరెస్ట్ చేసింది. దాదాపు 14 నెలలు జైల్లో ఉన్న తర్వాత 2024 సెప్టెంబర్ 26న బెయిల్ మంజూరైంది. సెంథిల్ బాలాజీ అరెస్టయి జైలు శిక్షను అనుభవిస్తున్న సమయంలో ఎలాంటి శాఖ లేకపోయినా మంత్రిగా కొనసాగారు. ఇదే విషయంలో మద్రాస్ హైకోర్టు బాలాజీపై తీవ్ర విమర్శలు చేసింది. శాఖ లేకుండా మంత్రిగా కొనసాగడం అంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లే అవుతుందని వ్యాఖ్యానించింది. ఆ తర్వాత న్యాయపరమైన చిక్కులు ఉత్పన్నం కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. బెయిల్ తర్వాత అన్నాడీఎంకేలో చేరి సెంథిల్ బాలాజీ మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంపై సుప్రీం కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. బెయిల్ ఇచ్చిన మరుసటి రోజు మీరు మంత్రిగా ప్రమాణం చేశారు. ఇప్పుడు సీనియర్ కేబినెట్ మంత్రిగా ఉన్నారు. సాక్షులు ప్రభావితం అవుతారనే అభిప్రాయం రావచ్చు'అని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలా తప్పులు చేసి 30రోజుల పాటు జైలు శిక్షను అనుభవించిన నేతల పదవులు కోల్పోయేలా బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తు చేసినట్లు సమాచారం.

# లోక్‌సభ నిరవధిక వాయిదా.. ప్రతిపక్ష నేతలపై స్పీకర్ ఫైర్

**ఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. ఈ సందర్భంగా విపక్షాల తీరుపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు. విపక్షాల వల్లే ఈసారి సభ సరిగా జరగలేదని ఆయన అన్నారు. ఇక రాజ్యసభ ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌పై అత్యధికంగా 37 గంటలపాటు జూలై 28, 29 తేదీల్లో ప్రత్యేక చర్చ నడిచింది. ఆగస్టు 18న భారత అంతరిక్ష కార్యక్రమ విజయాలపై కూడా ప్రత్యేక చర్చ మొదలైనా ప్రతిపక్ష ఎంపీల నిరసనల కారణంగా చర్చ పూర్తికాలేదు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన జాబితాలో 419 ప్రశ్నలు ఉన్నా,



కేవలం 55 ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగింది.

## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ



న్యూఢిల్లీ: కొంతకాలంగా ఓట్ చోరీ అంశంపై అటు ఈసీనీ, ఇటు కేంద్రాన్ని విమర్శిస్తున్న ఏఐసీసీ నేత రాహుల్ గాంధీలో అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించినట్లు తెలుస్తోంది. గురువారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా టీ బ్రేక్‌లో ఎన్డీఏ నేతలతో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్‌లో యువత టాలెంట్‌కు కొదవలేదు. చాలామంది యువ కాంగ్రెస్ నాయకుల్లో మంచి టాలెంట్ ఉంది. యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు. దాన్ని రాహుల్ గాంధీనే కల్పించడం లేదు. రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు. ఇది " కుటుంబ అభద్రతాభావం" అయి ఉండొచ్చు' అని ఎన్డీఏ నేతలతో మోదీ వ్యాఖ్యానించినట్లు సమాచారం. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు.

## ఏడుగురు ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయలేరా

-మొదటిపేజీ తరువాయి

గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలపై కఠినంగా వ్యవహరిస్తాం' అని లోకేశ్ తేల్చిచెప్పారు. శ్రీశైలం ఎమ్మెల్యే ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వం చేస్తున్న మంచి అంతా పోయి చివరకు ప్రజల్లో వ్యతిరేక భావన ప్రబలే ప్రమాదం ఉంది' అని వ్యాఖ్యానించారు.

**ఆ ఎమ్మెల్యేల పేర్లు ప్రస్తావిస్తూ సీరియస్**

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ పేర్లను ప్రస్తావిస్తూ లోకేశ్ సీరియస్ అయినట్లు సమాచారం. ఈ ఎమ్మెల్యేల వివాదాల్లో తప్పు ఎవరిదైనా చివరకు ప్రభుత్వంపై ప్రభావం పడిందని, ఇలాంటి విషయాల్లో ఎమ్మెల్యేలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే పనులు ఎవ్వరూ చేయొద్దని.. ఇన్‌చార్జి మంత్రులు తమ పరిధిలోని ఏడుగు ఎమ్మెల్యేలకు గట్టిగా హెచ్చరికలు పంపాలని సూచించారు.

**బ్యాక్‌గ్రౌండ్ చెక్ తప్పనిసరి..**

నెల్లూరు లేడీ డాన్, ఆమె ప్రియుడికి పెరోల్ అంశాన్ని లోకేశ్ హెూం మంత్రి అనితతో ప్రస్తావించారు. 'ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా లేకపోతే జరిగే నష్టం ఎలా ఉంటుందో గత వారం రోజులుగా చూస్తున్నాం. ఎవరు సిఫారసు చేసినా బ్యాక్‌గ్రౌండ్ చెక్ తప్పక జరగాలి. ఆ తర్వాత నిర్ణయం తీసుకోవాలి. తొందరపాటు నిర్ణయాలతో అనవసర వివాదాలు తప్పవు' అని అన్నారు.

## ఇకపై 2 వ పంటకూ సాగునీరు

### - కలెక్టర్ వెంకటేశ్వర్



**స్వర్ణసాగరం వాకాడు :** వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ ఆయకట్టు రైతులకు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ శుభవార్త చెప్పారు. గురు వారం వాకాడు పర్యటనకు విచ్చేసిన ఆయన స్వర్ణముఖి బ్యారేజ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు గంగ నీటి ద్వారా స్వర్ణముఖి బ్యారేజ్ ఆయకట్టు రైతులకు రబీ, ఖరీఫ్ రెండు సీజన్లో పంటలు సాగు చేసుకునేందుకు ప్రతియట సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం రెవెన్యూ, ఇరిగేషన్ సంయుక్తంగా సాగునీరు పై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. అదేవిధంగా బ్యారేజ్ నిర్వహణ సక్రమంగా లేక మరమ్మతులకు గురైందని, మరమ్మతల నిర్వహణకు రూ. 3 కోట్లతో ప్రభు త్వానికి ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. ఈ నవంబర్ డిసెంబర్ వర్షాకాలం అయిన వెంటనే మ్యారేజ్ నిర్వహణ పనులు మొదలు పెడతామని తెలిపారు. ప్రతిఏటా రూ. 11 లక్షలను వార్షిక మెయింటినెన్స్ కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. అనంతరం వాకాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఎక్సరే కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతుల స్వీకరించారు. టిడిపి నేత దువ్వూరు మధుసూదన్ రెడ్డి నూతన తాసిల్దార్ కార్యాలయం మంజూరు చేయాలని కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అత్యంత త్వరలో కార్యాలయ ఏర్పాటుకు అనుమతులు వచ్చేలా చేస్తానన్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు ఆయన స్పందిస్తూ, రెవెన్యూ ఎక్సైజ్ అధికారులతో సంయుక్త కమిటీ ఏర్పాటు చేసి బెల్టు షాపులను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి దోసకాయ కృష్ణమూర్తి, తూపిలి సాగునీటి సంఘం అధ్యక్షులు తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# దివ్యాంగుల పెన్షన్ టెన్షన్

సదరం సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ పేరిట కూటమి ప్రభుత్వం లక్ష మంది దివ్యాంగుల పెన్షన్లను రద్దు చేసింది. వారందరికీ సెప్టెంబర్ నుంచి పింఛన్లు నిలిపివేస్తున్నట్టు అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ చర్యతో దివ్యాంగులంతా ఆందోళన చెందుతున్నారు. 'దివ్యాంగుల పెన్షన్లు కూడా వదలరా.. మీకు మనసెలా వచ్చింది' అంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. కాలు, చేయి కూడదీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళనలకు దిగుతున్నారు. వరుస ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది.
ఆందోళనల్లో భాగంగా అనంతపురంలో గురువారం పెట్రోల్ పోసుకుని ఉద్దీప్ సింహ అనే దివ్యాంగుడు ఆత్మహత్యాయత్నం చేశారు. బాపట్లలో చల్లా రామయ్య అనే దివ్యాంగుడు సెల్ టవర్ ఎక్కిన ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేయగా.. అనంతపురంలో కలెక్టరేట్ ఎదుట దివ్యాంగులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై అర్ధనగ్నంగా పడుకుని సర్కారు తీరును ఎండగట్టారు. తిరుపతి కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలో నిర్వహించగా.. సుమతి అనే దివ్యాంగురాలు సొమ్మసిల్లి పడిపోయింది. ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. కలెక్టరేట్‌లోకి అధికారుల్ని వెళ్లనివ్వకుండా అడ్డుకున్న దివ్యాంగులు ప్రభుత్వానికి తమ ఉసురు తప్పక తగులుతుందంటూ శాపనార్థాలు పెట్టారు. కాగా.. పింఛన్ తొలగించారన్న మనోవేదనతో అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన దివ్యాంగురాలు మెండు గంగాభవాని (45) గురువారం ప్రాణం విడిచిందని స్థానికులు తెలిపారు.

**అనంతపురంలో తీవ్ర ఉద్రిక్తత**

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సంయుక్తంగా గురువారం అనంతపురం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. దివ్యాంగుల రాస్తారోకో చేపట్టడంతో కలెక్టరేట్ ఎదుట రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. అక్కడే హక్కుల వేదిక కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షుడు ఉద్దీప్ సింహ ఒంటిపై పెట్రోల్ పోసుకుని లైటర్‌తో అంటించుకునే ప్రయత్నం చేయడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. పోలీసులు లైటర్ గుంజుకుని ఉద్దీప్ సింహపై నీళ్లు పోశారు.
అనంతరం దివ్యాంగులు ఎండలో రోడ్డుపై అర్ధనగ్నంగా పడుకుని నిరసన తెలిపారు. 'సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేశ్, జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేల్లారా రండి.. మీ ప్రభుత్వంలో మాకు జరిగిన అన్యాయం చూడండి' అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. డీఆర్ఓ మలోల, డీఆర్‌డీఏ పీడీ శైలజ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన అక్కడికి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దివ్యాంగులు వారితో మాట్లాడేందుకు నిరాకరించడంతో కలెక్టర్ వినోద్‌కుమార్ అక్కడకు చేరుకుని వారితో మాట్లాడారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు వసంతకుమార్, కార్యదర్శి రాజేష్, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కో%-%ఆర్డినేటర్ హయినాథరెడ్డి దివ్యాంగులకు పింఛన్ ఎలా తొలగించారో వివరించారు. దీంతో కలెక్టర్ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ ఆత్మారామ్‌ను పిలిపించారు. కళ్లెదుట వైకల్యం కనిపిస్తున్నా తక్కువగా ఉన్నట్లు వైద్యులు ఎలా సర్టిఫికెట్ ఇస్తారని ప్రశ్నించారు. వెంటనే అందరికీ



మరోసారి రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. దివ్యాంగుల ఆందోళనకు వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం నగర అధ్యక్షుడు కాలేషా తదితరులు మద్దతు తెలిపారు.

**సెల్ టవర్ ఎక్కి నిరసన**

పెన్షన్లు తొలగించటంతో బాపట్లలో దివ్యాంగులు గురువారం కదం తొక్కారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి నిరసన చేపట్టారు. రాష్ట్ర సంచార జాతుల సంక్షేమ సంఘం నాయకుడు చల్లా రామయ్య తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా గల సెల్ టవర్ ఎక్కి సమస్య పరిష్కరించే వరకు దిగేది లేదని భీష్మించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని, బాపట్ల జిల్లాలో 3,824 దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రామయ్యకు మద్దతుగా సెల్ టవర్ వద్ద నినాదాలు చేస్తున్న శరత్ అనే వ్యక్తిని పోలీసులు బలవంతంగా వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఆందోళనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో సెల్ టవర్ వద్ద నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులను పోలీసులు తరిమికొట్టారు. పోలీసులకు ఎదురు తిరిగిన నలుగురిని బలవంతంగా పోలీస్ స్టేషన్లకు లాక్కెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేరుగు నాగార్జున డీఎస్పీ రామాంజనేయులు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వివాదం జరిగింది. ఎట్టకేలకు దివ్యాంగుల పెన్షన్లు తొలగింపుపై అర్జీని మేరుగు నాగార్జునతో కలిసి చల్లా రామయ్య ఆర్డీవో గ్లోరియాకు అందజేశారు. కాగా.. సెల్ టవర్ ఎక్కిన చల్లా రామయ్యపై కేసు నమోదు చేసినట్టు సీఐ రాంబాబు తెలిపారు.

**తిరుపతిలో దివ్యాంగుల ధూంధాం**

తొలగించిన పింఛన్లు వెంటనే పునరుద్ధరించాలంటూ దివ్యాంగులు తిరుపతి కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా చేపట్టారు. కలెక్టరేట్‌లోకి అధికారులెవరినీ వెళ్లనీయకుండా.. లోపల ఉన్న వారిని బయటకు రాకుండా గేటుకు అడ్డంగా బైఠాయించి నిర్బంధించారు. మండుటెండలో ధర్నా చేయుటంతో సుమతి అనే దివ్యాంగురాలు సొమ్మసిల్లిపడిపోయింది. చికిత్స నిమిత్తం ఆమెను ఆసుపత్రికి తరలించారు. 75 శాతం నుంచి 90 శాతం ఉన్న వైకల్యం కూటమి ప్రభుత్వం వచ్చాక 40 శాతానికి ఎలా తగ్గిపోతుందని నిలదీశారు. వైద్యుల్ని దివ్యాంగుల వద్దకే పంపించి న్యాయం జరిగేలా చూస్తానని కలెక్టర్ వెంకటేశ్వర్ ఫోన్‌లో దివ్యాంగులకు హామీ ఇచ్చారు. దివ్యాంగుల ఆందోళనకు వైఎస్సార్‌సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మద్దతు తెలిపారు.

**దివ్యాంగుడి పింఛన్ కోత.. నిరుపేద కుటుంబం గుండెకోత**

' పింఛన్ రీవెరిఫికేషన్ పేరుతో వైకల్య శాతం తగ్గింపు
' ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు

కూటమి ప్రభుత్వం వైకల్య శాతాన్ని తగ్గించడంతో పింఛన్ తగ్గిపోతుందని ఆ కుటుంబం ఆందోళన చెందుతోంది. విజయవాడ భవానీపురం 40వ డివిజన్‌కు చెందిన పొందుగుల చిన్నపరెడ్డి కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. 2022లో చెట్టుమీద నుంచి పడటంతో వెన్నుపూస పూర్తిగా దెబ్బతింది. కాళ్లు రెండూ చచ్చుబడిపోయి పూర్తిగా మంచానికి పరిమితమయ్యాడు. వైద్యులు పరీక్షించి 90శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువీకరిస్తూ సదరం సర్టిఫికెట్ జారీ చేశారు. చిన్నపరెడ్డి బాగోగులు చూసుకోవడమే అతని భార్యకు సరిపోతోంది. కుటుంబ పోషణ, కుమార్తె చదువు భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో ఆ కుటుంబం 2023వ సంవత్సరంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసింది. పెద్ద మనసుతో ఆయన ఆదుకున్నారు. రూ.10 లక్షల ఆర్థిక సాయం చేశారు. అప్పటి కలెక్టర్ ఢిల్లీరావు స్వయంగా బాధితుడి ఇంటికి వెళ్లి ఈ సాయం చెక్కు అందజేశారు. సామాజిక పింఛన్ రూ.10వేలు మంజూరు చేశారు. వచ్చే పెన్షన్‌తో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక చిన్నపురెడ్డి పింఛన్‌ను రీ వెరిఫికేషన్ చేసి.. వైకల్యాన్ని 85 శాతంగా చూపుతూ సదరం సర్టిఫికెట్ జారీ చేశారు. పింఛన్ రూ.6 వేలే వస్తుందని అధికారులు నోటీసులిచ్చారు. దీంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్లింది. ఈ పరిస్థితుల్లో తాము బతికేదెలా అంటూ ఆందోళన చెందుతోంది.

# ఓటమి భయంతో కూటమి కుట్ర

చిన్న వార్డులోను ఓటమి భయం వెన్నాడుతున్న కూటమి నేతలు కుట్రలు పన్ని వార్డును విచ్ఛిన్నం చేశారు. ఉప ఎన్నికల సమయంలో వార్డులో ప్రాంతాలను తొలగించకూడదని నిబంధనలున్నా.. నేతల కుట్రకు అధికారులు వత్తాసు పలికారు. వార్డులోంచి ఈ ప్రాంతాలను ఎందుకు తొలగించారని స్థానికులు ప్రశ్నిస్తే అధికారులు నీళ్లు నములుతున్నారు. 484 ఓట్లున్న ఈ ప్రాంతాలు వైఎస్సార్‌సీపీకి అనుకూలమైనవనే కారణంతోనే ఈ దురాగతాలకు పాల్పడ్డారని తెలుస్తోంది. పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీలో ఈ అప్రజాస్వామిక పనులు యథేచ్ఛగా సాగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్ రెడ్డి.. దాచేపల్లి, నడికుడి పంచాయతీలను కలిపి దాచేపల్లి నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేయించారు. ఈ నగర పంచాయతీకి 2023లో తొలి ఎన్నికలు జరిగాయి. మూడోవార్డు నుంచి విజయం సాధించిన మునగా రమాదేవి వైఎస్సార్‌సీపీ తరపున తొలి నగర పంచాయతీ చైర్‌పర్సన్ అయ్యారు. అప్పుడు ఈ వార్డులో 1,596 ఓట్లున్నాయి. రమాదేవికి 189 ఓట్ల మెజార్టీ లభించింది. తరువాత అనారోగ్యంతో రమాదేవి మరణించడంతో మూడోవార్డుకు ఉప ఎన్నిక నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఉన్నతాధికారులు నగర పంచాయతీ అధికారులను ఆదేశించారు. దీంతో కూటమి నేతల్లో భయం మొదలైంది. ఈ వార్డులో గెలిచే సత్తా లేదు కాబట్టి వార్డునే విచ్ఛిన్నం చేయాలని కుట్రపన్నారు. వారు చెప్పినట్లే అధికారులు చేసేశారు. గతంలో ఈ వార్డు పరిధిలో ఉన్న చేపలగడ్డ, రంగనాయకస్వామి దేవాలయం, బొడ్రాయి సెంటర్ ప్రాంతాలను ఈ వార్డు నుంచి తొలగించారు. గతంలో




1,596 ఓట్లున్న ఈ వార్డులో ఇప్పుడు 1,112 ఓట్లు మాత్రమే ఉన్నట్లు అధికారులు ఓటర్ల జాబితా నమూనా సిద్ధం చేశారు. ఈ వార్డు నుంచి తొలగించిన మూడు ప్రాంతాల్లో 484 ఓట్లున్నాయి.

**స్పందించని కమిషనర్**

ఈ విషయంలో నగర పంచాయతీ కమిషనర్ జి.వెంకటేశ్వర్లు వ్యవహారశైలి వివాదస్పదంగా మారింది. ఉప ఎన్నిక నేపథ్యంలో తమ ప్రాంతాలను వార్డులోంచి ఎందుకు తీసేశారని అడిగితే ఆయన స్పందించడంలేదని ఆయా ప్రాంతాల వారు చెబుతున్నారు. ఉప ఎన్నిలో టీడీపీకి అనుకూలంగా పనిచేసేలా ఆయన వ్యవహారశైలి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## నాలా చట్టం రద్దు

-మొదటిపేజీ తరువాయి

మార్చబోతున్నారు. భూములు కేటాయించే క్రమంలో ఆయా సంస్థల అనుభవం, డీపీఆర్‌ల మూల్యాంకనం, ప్రాజెక్టు అమలు కాలపరిమితి వంటివి పరిగణనలోకి తీసుకుంటారు. దరఖాస్తుదారు అంచనా వేసిన ప్రాజెక్టు వ్యయంలో 50% నెట్‌వర్త్ ఉండాలి. పేరెంట్ కంపెనీకి 76% వాటా ఉండాలి. కన్సార్షియంలో గరిష్ఠంగా ముగ్గురు సభ్యులు ఉండాలి. ప్రధాన సభ్యునికి 51%, మిగిలిన ఇద్దరికి కనీసం చెరో 20% వాటా ఉండాలి. పర్యాటక ప్రాజెక్టులకు భూమి అప్పగించిన మూడు నెలల్లోపు పనులు ప్రారంభించాలి. పెద్ద ప్రాజెక్టులను రెండేళ్లలోగా, మెగా ప్రాజెక్టులను మూడేళ్లు, అంతకన్నా మెగా ప్రాజెక్టులను నాలుగేళ్లలోగా పూర్తి చేయాలి. లేకపోతే కేటాయించిన భూములను రద్దు చేసేలా విధానం మార్చబోతున్నారు.

**అమరావతిలో అభివృద్ధికి..**

అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు ఆమోదించాలనీ నిర్ణయం. ఆ సిఫార్సులకు అనుగుణంగా సీఆర్‌డీఏ కమిషనర్ తగిన చర్యలు తీసుకునేందుకు అనుమతి.
రాజధాని ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటయిన విట్, ఎస్‌ఆర్‌ఎం విద్యాసంస్థల విస్తరణకు మరో 100 ఎకరాల చొప్పున భూ కేటాయింపులకు ఆమోదం. ఎకరం రూ.2 కోట్లకు కేటాయిస్తారు.
అమరావతిలో ల్యాండ్ పూలింగ్ విధానంలోని జోన్లలో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి, ఏడేళ్ల నిర్వహణ పనులకు ఈపీసీ విధానంలో టెండర్లు ఆహ్వానించేందుకు ఆమోదం. ఈ జోన్లలో అభివృద్ధి, మౌలిక సౌకర్యాల కల్పనను రూ.904 కోట్లతో చేపట్టేందుకు పాలనామోద ప్రతిపాదనలకు పచ్చజెండా.
అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలో మంచినీటి వసతుల కల్పనకు 43, 44 ప్యాకేజీల్లో ఎల్–1 బిడ్డర్లకు పనులు అప్పగించేందుకు ఆమోదం.

## డీఎస్సీ మెరిట్ జాబితా నేడే

-మొదటిపేజీ తరువాయి

విడుదల చేసిన తర్వాత కూడా ప్రతిభ కనబరిచిన ఏ అభ్యర్థీ నష్టపోకూడదనే ఆలోచనతో టెట్ మార్కుల వివరాలు సవరించుకోవడానికి ఆఖరి అవకాశం కూడా ఇచ్చామని తెలిపారు. స్పోర్ట్స్ కోటా మెరిట్ జాబితా పూర్తయిన నేపథ్యంలో మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేశామని వివరించారు. కాగా, మెరిట్ లిస్టు ఆధారంగా డీఈవోలు ఆయా జిల్లాల్లో పోస్టుల సంఖ్యకు అనుగుణంగా కటాఫను నిర్ణయించనున్నారు. ఎంపికైన అభ్యర్థులను ఒక ఉద్యోగానికి 1:1 ప్రాతిపదికన సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలుస్తారు. వెరిఫికేషన్‌కు పిలవడమంటే ఉద్యోగానికి ఎంపికైనట్లే!

**వెరిఫికేషన్‌కు ముందే సర్టిఫికెట్ల అప్‌లోడ్**

వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టుల నియామక ప్రక్రియలో భాగంగా 'జోన్ ఆఫ్ కన్సిడరేషన్'లోకి వచ్చిన అభ్యర్థులకు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్ అందిస్తామని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు ఇటీవల తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం, గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్ల జెరాక్స్ కాపీలు, 5 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు వ్యక్తిగతంగా హాజరుకావాల్సి ఉంటుందన్నారు. వెరిఫికేషన్‌కు హాజరుకావడానికి ముందే సంబంధిత సర్టిఫికెట్లను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరని తెలిపారు. వెరిఫికేషన్ సమయంలో సమర్పించాల్సిన సర్టిఫికెట్ల వివరాల చెక్ లిస్ట్ డీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో అభ్యర్థి హాజరు కాకపోయినా, సరైన సర్టిఫికెట్లు సమర్పించకపోయినా, తగిన విద్యార్హతలు లేనట్లుగా రుజువైనా.. మెరిట్ లిస్టులో తర్వాత ఉన్న అభ్యర్థికి అవకాశం ఇస్తారు. ఉపాధ్యాయ ఉద్యోగం ఇప్పిస్తామంటూ దళారులు చెప్పే మాటలు, సోషల్ మీడియా వేదికగా అసత్య వదంతులను నమ్మి మోసపోవద్దని డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి సూచించారు. దుష్ప్రచారం ద్వారా అభ్యర్థులను ఆందోళనకు గురిచేయడంతో పాటు వారి మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇలాంటి వదంతులను సృష్టించి, వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులు కేవలం డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉన్న ప్రకటనలు, నోటిఫికేషన్లు, ఫలితాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అభ్యర్థుల వ్యక్తిగత స్కోర్లు, మెరిట్ లిస్ట్, ఎంపిక జాబితాలు, నియామక ఉత్తర్వులు మెగా డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్, జిల్లా విద్యాధికారి వెబ్‌సైట్, క్యాండిడేట్ లాగిన్‌లో, ప్రభుత్వం ద్వారా విడుదల చేసే పత్రికా ప్రకటనల ద్వారా మాత్రమే తెలియజేస్తామని తెలిపారు.

## పక్కదారి పడుతున్నా.. ఎరువులు?

అమరావతి, స్వర్ణసాగరం

రాష్ట్రంలో యూరియా, డీఏపీ ఎరువుల ధరలను వ్యాపారులు పెంచేశారు. కొన్నిచోట్ల రైతులకు అందుబాటులో ఉంచడం లేదు. యూరియా బస్తా రూ.266 చొప్పున అమ్మాల్సి ఉండగా, బహిరంగ మార్కెట్లో రూ.350–375 వరకు వసూలు చేస్తున్నారు. డీఏపీ బస్తా రూ.1,350 కాగా, రూ.1,550 తీసుకుంటున్నారు. దీంతో రైతులు ప్రాథమిక సహకార పరపతి సంఘాలు(పీఏసీఎస్), జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలు(డీసీఎంఎస్),రైతు సేవా కేంద్రాలకు(ఆర్‌ఎస్‌కే) వెళ్తున్నారు. అక్కడేమో స్టాక్ అరకొరగా ఉంది. పైగా పీఏసీఎస్‌లపై కొత్తగా నియమించిన త్రిసభ్య సంఘాల సిఫార్సులు అధికం కావడంతో 200 టన్నుల ఎరువులు వచ్చినా ఒక్కరోజులోనే ఖాళీ అవుతున్నాయి. కేటాయింపులు ఎక్కువగా తీసుకొని, రైతులకు సరిపడా అందించడంలో మార్క్‌ఫెడ్ వైఫల్యం కన్పిస్తోంది. భారీగా ఎరువులు పక్కదారి పడుతున్నట్లు కేంద్రం హెచ్చరిస్తున్నా, కఠిన చర్యలు లేవు.

**సాగు తగ్గినా, పెరిగిన అమ్మకాలు**

ఖరీఫ్ సాధారణ విస్తీర్ణంలో ఈ ఏడాది ఇప్పటికి 65%లోపే పంటలు సాగయ్యాయని వ్యవసాయ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రసాయన ఎరువులు ఎక్కువగా వాడే మిరప, పత్తి సాగు కూడా తగ్గిపోయింది. రాయలసీమలో ప్రధాన పంట వేరుశనగ కేవలం 4.45 లక్షల ఎకరాలు (సాధారణంలో 32%) మాత్రమే సాగైంది. నాగార్జునసాగర్ ఆయకట్టులో వరి నాట్లు మొదలే కాలేదు. ఖరీఫ్ అవసరాలకు 16.76 లక్షల టన్నుల ఎరువులు కేటాయించగా, ఇప్పటికే 11.45 లక్షల టన్నుల అమ్మకాలు పూర్తయ్యాయి. సెప్టెంబరు ఆఖరు వరకు ఖరీఫ్ సమయం ఉంది. ఓ పక్క పంటల సాగు తక్కువగా ఉన్నా, ఎరువులు మాత్రం తెగ అమ్ముడైపోతున్నాయి. అదేమంటే, రైతులు ముందే కొనుక్కుని దాచుకుంటున్నారని అధికారులు చెబుతున్నారు. అలాంటివారు 5 శాతమైనా ఉండరని క్షేత్రస్థాయి వాస్తవాలు సూచిస్తున్నాయి.

**ఎక్కడ చూసినా ఎక్కువ ధరలే**

ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొవ్వ, నందిగామ, గుడివాడ, పామర్రు, కంకిపాడు, మచిలీపట్నం ప్రాంతాల్లో వ్యాపారులు ఎరువులకు అధిక ధరలు వసూలు చేస్తున్నారు. పురుగు మందులు కొంటేనే యూరియా బస్తా అని లింకులు పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు.
కాకినాడ జిల్లా గండేపల్లి సహకార సంఘానికి యూరియా చేరడమే ఆలస్యం.. వెంటనే అయిపోయింది. పెద్దాపురం పీఏసీఎస్‌కు 170 టన్నులు కేటాయిస్తే, 2 రోజుల్లోనే ఖాళీ అయ్యింది.
విజయనగరం జిల్లాలో వరి నాట్లు ముమ్మరమైన ప్రస్తుత తరుణంలో ఎరువుల కొరత వేధిస్తోంది. 6 వేల టన్నుల యూరియా అవసరం కాగా, 850 టన్నులు మాత్రమే ఉంది. రైతు సేవా కేంద్రాల్లో నిల్వలు లేవు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఒక్కో బస్తాపై రూ.200 అధికంగా వసూలు చేస్తున్నారు.

**మార్క్‌ఫెడ్‌కు కోటా పెంచొచ్చుగా!**

ప్రైవేటు వ్యాపారులైతే యూరియా రవాణా ఖర్చులు సొంతంగా భరించాలి. ఆ మేరకు లాభాలేసుకుని బస్తాకు రూ.100–200 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అదే మార్క్‌ఫెడ్ రవాణా ఖర్చుల్ని ప్రభుత్వమే భరిస్తుంది. అందుకే సొసైటీలు, డీసీఎంఎస్, ఆర్‌ఎస్‌కేల్లో ఎమ్మార్పీ ధరకు విక్రయిస్తున్నారు. రైతులూ వస్తున్నారు. రాష్ట్రానికొచ్చే ఎరువుల్లో 50% మార్క్‌ఫెడ్‌కు, 50% ప్రైవేటు దుకాణదారులకు కేటాయిస్తున్నారు. మార్క్‌ఫెడ్‌కు కోటా పెంచితే రైతులకు ఎరువులు వాస్తవ ధరతో అందుబాటులో ఉంటాయి. రవాణా ఖర్చుల రూపంలో ప్రభుత్వంపై అదనంగా రూ.10–15 కోట్ల భారం పడినా, రైతులకు ఒనగూరే

# పూతలపట్టులో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ భూమి పూజ





## రూ.60 లక్షల వ్యయంతో అన్న క్యాంటీన్ భవన నిర్మాణం

**ఐరాల,ఆగస్ట్ 21 స్వర్ణ సాగరం :** ఐరా ల,పూతలపట్టులో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ శ్రీకారం చుట్టారు. గురువారం ఉదయం పూతలపట్టు మండల కేంద్రంలోని పోలీసు స్టేషను సమీపంలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించబోయే నూతన అన్న క్యాంటీన్ భవనానికి పూతలపట్టు నియోజకవర్గం నాయకులతో కలిసి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చడం, నిరుపేదలకు అతి తక్కువ ధరకే శుభ్రమైన ఆహారం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్లను స్థాపిం చడం జరిగిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు స్ఫూర్తితో 2014లో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలని తీర్చారనిఅన్నారు, ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లి మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాలెం మండల అధ్యక్షులు ఎన్.పి. ధరణి నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# “ధర్మకర్త నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరిన వరిగొండ దేవళాలమిట్ట బ్రహ్మేశ్వర శివాలయం”

## పాత్రికేయ సమావేశంలో భక్తులు గ్రామస్తులు.

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 21**

మండలంలోని వరిగొండ పంచాయతీ దేవళాలమిట్ట లో పురాతన బ్రహ్మేశ్వర శివాలయం ధర్మకర్త నిర్లక్ష్య వైఖరి కారణంగా శిథిలావస్థకు చేరినట్లు స్థానిక గ్రామస్తులు భక్తులు గురువారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో పేర్కొన్నారు. ఈ ఆలయానికి సంబంధించిన 13 ఎకరాల 50 సెంట్లు ఆలయ భూముల కౌలు వేలంపాటలు నిర్వహించాల్సి ఉండగాగ్రామస్తులు భక్తుల అభ్యంతరాల మధ్య వాయిదా వేశారుఈ సందర్భంగా వారుమాట్లాడుతూగత కొన్ని సంవత్సరాలుగా ఈ ఆలయానికి సంబంధించిన జమా ఖర్చులు ఇతర విషయాలుతెలిపి పాటలు జరపాలని ధర్మకర్తకు సూచించారు

దీనిపై ఆగ్రహించిన ధర్మకర్త ఈ ఆలయం తనది అని అడగడానికి మీరెవరు అంటూ నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో లెక్కలు చెప్పి పాటలు జరపాలన్న డిమాండ్ తో వేలం పాటలు వాయిదా పడ్డాయి. 2019బి20 సంవత్సరంలో ధర్మకర్త ఆలయంలో వివిధ కార్యక్రమాలకు నిర్వహణకువివిధ పద్దుల కింద దాదాపురూ 4 లక్షల 75000ఖర్చుపెట్టినట్లుతెలుస్తుందని కనీసం ఆలయంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని వారు ఆరోపించారు

ఇటీవల ఒక దాత తాను ఆలయ నిర్మాణానికి రూ 50 లక్షలు ఖర్చుపెడతానని చెప్పినప్పటికీ ధర్మకర్త తిరస్కరించినట్లు వారు తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈఆలయ అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి నూతన పాలకమండలి ఏర్పాటు చేసి భక్తుల మనోభావాలు కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. వేలంపాటల వాయిదా విషయమై సంబంధిత దేవాదాయ శాఖ అధికారిని వివరణ కోరగా దేవాలయ భూములఆదాయం జమా ఖర్చులు విషయమై అభ్యంతరాలు తెలిపారని వాటిని సరిచేసి వేలంపాటలు నిర్వహిస్తామని తెలిపారు. ఈమీడియా సమావేశంలో తాంద్ర నాగరాజు కర్పూరం వెంకు రెడ్డి తాంద్ర బాలాజీ ఈగ రవి డి అమరేంద్ర గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు





# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

## సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ




**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 21**

రాష్ట్రంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని మినీ ల జీవోలు ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్కే మస్తానమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తానమ్మ సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చిన పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. వీరికి కేటాయించిన ఫోన్లు పనిచేయడం లేదని పోషణ ట్రాకర్ బాల సంజీవిని యాప్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదని నెట్ సమస్య కారణంగా అంగన్వాడీలు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు

# పరశురామేశ్వర స్వామి సేవలో సోషల్ వెల్ఫేర్ కమిషనర్



**స్వర్ణ సాగరం-ఏర్పేడు ఆగస్టు 21**

గుడిమల్లం శ్రీ ఆనందవల్లి సమేత శ్రీ పరశురామేశ్వర స్వామి సేవలో సోషల్ వెల్ఫేర్ కమిషనర్ శ్రీమతి లావణ్య వాణి ఐఏఎస్ స్వామివారిని దర్శనానికి విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో ఈఓ రామచంద్రారెడ్డి స్వాగత ఏర్పాట్లు చేసి స్వామి అమ్మవారి దర్శనాన్ని చేయించారు అలాగే స్వామివారి యొక్క విశిష్టతను ఆలయ కార్య నిర్వహణ అధికారి లావణ్య వాణి కి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విక్రమ్ కుమార్ రెడ్డి డిప్యూటీ కలెక్టర్ పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలి



## ఇకనుంచి సెల్ ఫోన్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్లైన్ అనుమతులు పొందవచ్చు

## పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు...తవణంపల్లె ఎస్ఐ చిరంజీవి

**స్వర్ణసాగరం తవణంపల్లె ఆగస్ట్-21 :**

వినాయక చవితి వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని తవణంపల్లె ఎస్ ఐ చిరంజీవి మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను జరుపుకునేందుకు ప్రతి గ్రామములోని నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఇంతకుముందులా మీ సేవకు వెళ్లి అనుమతులు పొందే అవసరం లేదని నేరుగా తమ చేతుల్లో ఉన్న సెల్ ఫోన్ నుంచే అనుమతులు పొందవచ్చని తెలిపారుగణేష్ ఉత్సవ్ డాట్ నెట్' వెబ్సైట్ లో పూర్తి వివరాలను పొందుపరిచి పోలీస్ అనుమతులు సులభంగా పొందవచ్చు అని తెలిపారు. వినాయక చవితి వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. చవితి వేడుకల నిర్వాహకులు తక్షణమే ఆన్లైన్లో రిజిస్టర్ అయ్యి అనుమతులు తీసుకోవాలని సూచించారు. పోలీసు నిబంధనలను అతిక్రమిస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చిల్లకూరు బాలకృష్ణారెడ్డికి పితృవియోగం



## సుబ్రహ్మణ్యం రెడ్డికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 21.**

నాయుడుపేట పట్టణానికి చెందిన చిల్లకూరు బాలకృష్ణారెడ్డి తండ్రి చిల్లకూరు సుబ్రహ్మణ్యం రెడ్డి(అబ్బయ్య రెడ్డి) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గారు పట్టణానికి చెందిన పలువురు నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, పదార్తి హరినాథ్ రెడ్డి, కటకం జయరామయ్య, షైక్. షబ్బీర్, పెర్నాటి. రాహుల్, మీజురు వంశీ తదితరులు నాయుడుపేట పట్టణంలోని బి ఏం ఆర్ నగర్ లో గల బాలకృష్ణారెడ్డి నివాసానికి చేరుకుని అబ్బయ్య రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలకృష్ణ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు వినోదాన్ని విజ్ఞానాన్ని అందించినవి జానపదలే.

**తవణంపల్లి స్వర్ణసాగరం ఆగస్టు-21:**



జానపద దినోత్సవం సందర్భంగా జానపద పాటల మాసోస్తవ కార్యక్రమంలో భాగంగా మనసంస్కృతి కళా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జానపద పాటల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా తవణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జానపద పాటల పైన మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డప్ప జానపద పాటల పైన కళల రూపంలో విద్యార్థులను చైతన్య పరచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు జానపద కళల పైన అభిరుచులు కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం జానపదాలు పైన మండల జిల్లా రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కళలు పైన ప్రతి ఒక్కరు ఆసక్తి కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి హేమలత మాట్లాడుతూ జానపద పాటలు కళలను ప్రోత్సహించాలని, ఒక జాతి నిర్మాణానికి అవసరమైన ఆకారాలు జానపద కళలు అందిస్తాయని, ఇలాంటి సంస్కృతి వాతావరణాన్ని విద్యార్థులు తెలుసుకొని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జానపద ప్రదర్శన కళలకు తెలుగు భూమి పండిన పంట పొలం వంటిదని శతాబ్దాలుగా ప్రజలకు వినోదాన్ని విజ్ఞానాన్ని అందించినవి జానపదలేనని తెలిపారు. అనంతరం తవణంపల్లి ఎన్జీవో అనంత కుమార్ మాట్లాడుతూ పల్లెటూరు వారు పాడుకునే పాటలు జానపద గీతాలని నేటికీ ఇవి అంతరించిపోకుండా ఈ కళలను కాపాడుకునే బాధ్యత సమాజం పైన విద్యార్థుల పైన అందరి పైన ఉందని తెలిపారు. విశ్రాంతి ఉపాధ్యాయులు పూల మనోహర్, పూసల నరసింహులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలి



## పోలీసు నిబంధనలు అతి కమరిస్తే కఠిన చర్యలు

స్వర్ణసాగరం ప్రతినిధి డక్కిలి

డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రావు వినాయక చవితి వేడుకలు ప్రతాంతమైన వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని డక్కిలి సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రావు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు గురువారం ఆయన పలు గ్రామస్తులతో మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు జరుపుకునేందుకు ప్రతి గ్రామంలో నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు ఇంత ముందులా మీ సేవకి వెళ్లి అనుమతులు పొందే అవసరం లేదని నేరుగా తమ చేతిలో సెల్ఫోన్ నుంచి అనుమతులు పొందవచ్చు అని తెలిపారు. గణేష్ ఉత్సవ డాట్ నెట్ వెబ్సైట్ పొందుపరిచి పోలీస్ అనుమతులు సులభంగా పొందవచ్చు అని తెలిపారు మండలంలో గణేష్ ఉత్సవ అనుమతి పొందిన పలు గ్రామ కమిటీ సభ్యులకు పలు సూచనలు తెలియజేశారు. వినాయక చవితి వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో శాంతియుతంగా నిరూపించుకునేందుకు అందరూ సహకరించాలని కోరారు చవితి వేడుకలు నిర్వహించే వాళ్ళు తక్షణమే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ అయ్యి అనుమతులు తీసుకోవాలని సూచించారు పోలీస్ నిబంధనలో అధికమరిస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు

స్వర్ణ సాగరం- తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి కర్మకాండ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లావైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన చెంచు రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వాసుదేవ నాయుడు మాట్లాడుతూ – "ప్రజల కోసం నిరంతరం కృషి చేసి, వారికి అండగా నిలిచిన నాయకుడు చెంచు రెడ్డి ఆయన చూపిన మార్గం వైఎస్సార్సీపీ నాయకులకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుంది. ప్రజా సేవలో ఆయన నిబద్ధతను మనమంతా అనుసరించాలి" అని పేర్కొన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చెంచు రెడ్డి ప్రజా సేవా పంథాను గుర్తుచేసుకుంటూ పలువురు నేతలు ఆయనను స్మరించారు. అభివృద్ధి పనుల ద్వారా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా చెంచు రెడ్డి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి స్మృతివందనం చేశారు. కార్యక్రమం గౌరవప్రదంగా, సజావుగా సాగింది.

# 300ఏళ్ల మామాండూరు దర్గా ఉరుసులో పాల్గొన్న డా షేక్ ఫరీద్ బాబా

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 21



300సంవత్సరాల పురాతన మహిమాన్విత మామండూరు నట్టడివిలో వెలసిన వీర్-ఎ-కామిల్ హాజరత్ షేక్ సయ్యద్ సర్వరుద్దీన్ షహీద్ ఔలియా రహమతుల్లా అలైహి వారి ఉరుసు ఉత్సవంలో రేనిగుంట ఎంఎ జబ్బార్ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ షేక్ ఫరీద్ బాబా హాజరయ్యారు. తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, మామండూరు గ్రామం, కుక్కల దొడ్డి హబీబ్ నగర్, మధ్య ఉన్న ఈ దర్గాకు ఎంతో చరిత్ర, స్థల ప్రాశస్త్యం ఉంది. దర్గా ధర్మకర్త షేక్ అక్బర్ బాష, మాజీ సర్పంచ్ షేక్ జహంగీర్ బాష, కమిటీ సభ్యులు షేక్ చాన్ బాష, షేక్ షాబుద్దీన్, గౌస్ మోద్దీన్, యస్, యం.డి. హనీఫ్, యస్.గౌస్ పిర్, యస్. బాబు సాహెబ్, బాష ముస్తాక్, షేక్ అమీర్ పర్యవేక్షణలో ఈ ఉరుసు ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు కులమతాలకు అతీతంగా దర్గాకు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. 300 సంవత్సరాలకు ముందు నుంచి ఈ దర్గా ప్రాచుర్యంలో ఉందని, దర్గా దర్శనానికి చిరుత పులి తో పాటు పెద్ద సర్పం కూడా వచ్చేవని ప్రతీతి. ఉరుసు సందర్భంగా దర్గాకు వచ్చే భక్తులకు నిర్వాహకులు ఉచిత భోజన ఏర్పాటు చేశారు. ఉరుసు నిర్వహణకు ఎవరి నుంచి కూడా ఎలాంటి సహాయాలు తీసుకోకుండా నిర్వాహకులే స్వయంగా సొంత నిధులను వెచ్చించడం గమనార్హం. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ ఎల్లమ్మ తల్లి గుడి వంశపారంపర్య ధర్మకర్త, టీడీపీ సీనియర్ నాయకుడు టి. ఏలుమలై రెడ్డి తదితరులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

## ఎఫ్.ఆర్.ఎస్ రద్దు చేయాలని నిరసన

కోట స్వర్ణసాగరం ఆగస్టు 21

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, ఎఫ్.ఆర్.ఎస్ రద్దుచేయాలని,మినీల జీఓ ఇవ్వాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, గ్రాట్యూటీ జీఓలో మార్పులు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ %ఢ% హెల్పర్స్ యూనియన్(సిఐటియు) కోట మండలం ప్రాజెక్టు అధ్యక్షురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు,వర్కర్లు, గురువారం సాయంత్రం తమ విధులను ముగించుకొని తహసీల్దార్ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జునరావుకు తమ డిమాండ్లను తెలుపుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కోట ప్రాజెక్ట్ అధ్యక్షురాలు విజయమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని,మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదని,ఈ కాలంలో పని భారం పెరిగిందన్నారు. 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారు.అయినా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన పోన్లు పనిచెయ్యటం లేదని,పోషణట్రాకరు, బాలసంజీవిని యాప్పు అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయటంలేదన్నారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో ఇంటర్ నెట్ సమస్య తీవ్రంగా ఉంది. కాని అధికారులు లబ్ధిదారులు కు పోటోక్యాప్చర్,ఓటిపి,ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంగన్వాడీ సరుకులు అన్ని ఒక్కసారిగా రావటంలేదని నెట్ సిగ్నల్ లేకపోవడం,సర్వర్లు పనిచేయక పోవడంవలన లబ్ధిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి,మినీలును మెయిన్ వర్కర్లుగామార్చుతూ జీవో ఇవ్వాలని,యాప్ లు కలిసి ఒక యాప్ గా మార్పు చేయాలని,ఎఫ్.ఆర్.ఎస్,ఇన్,అవుట్ రద్దు చేయాలని,సెంటరు నిర్వహణకు ట్యాబ్ లు ఇవ్వాలని 5జి నెట్ ఇవ్వాలని ప్రధాన మంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా అంగన్వాడీలు అప్పగించరాదన్నారు.

గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్లు ప్రమోషన్ లకు గైడ్లైన్స్ రూపొందించాలని కోరుతున్నామని,వెంటనే అంగన్వాడీ యూనియన్స్ ను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు టీచర్లు పాల్గొన్నారు.



# తప్పిన వ్యాక్సిన్ డోస్లను తప్పనిసరిగా వేయించాలన్న డా చక్రపాణి

## వ్యాక్సినేషన్ విలువలు తెలిపిన హెల్త్ సూపర్వైజర్ కామరాజు

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 21

రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాలమేరకు 5 నుంచి 7 సంవత్సరాల వయస్సు గల వారికి ఇచ్చే 2వ దీపీటి అదనపు మోతాదులు మరియు 10, 16 సంవత్సరాల వయసు వారికి ఇవ్వవలసిన టీడీ వాక్సినేషన్ మోతాదులు గతంలో తప్పిపోయిన వారికి ప్రత్యేక వాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా 100% వాక్సినేషన్ జరగాలని, ప్రత్యేకించి పైన పేర్కొన్న వయస్సు గల పిల్లలు పాఠశాలలు, కళాశాలలలో ఉంటారని అలాంటి వారు ఎవరూ తప్పిపోకుండా చూడాలని డాక్టర్ చక్రపాణి ఆదేశించారని హెల్త్ సూపర్వైజర్ కామరాజు తెలిపారు. అందులో భాగంగా రేణిగుంట పట్టణంలోని పాఠశాలలో దీపీటీ డీపీటీ, టీడీ వాక్సిన్ లపై హెల్త్ సూపర్వైజర్ కామరాజు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఫ్తీరియా అనే కంఠసర్పి వ్యాధి కొరినే బాక్టీరియం డిఫ్తీరియే అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి అని, ఇది ప్రధానంగా దగ్గినా, తుమ్మినా గాలిలోకి విడుదలయ్యే తుంపరల ద్వారా ఇతరులకు సోకుతుందని, కలుషితమైన వస్తువులు లేదా చర్మ సంబంధిత గాయాల ద్వారా కూడా అరుదుగా వ్యాపిస్తుందని కామరాజు తెలిపారు. గొంతు నొప్పి, జ్వరం, మెడ వాపు మరియు గొంతులో బూడిద రంగు పొర ఏర్పడటం ఈ వ్యాధి లక్షణాలని అన్నారు. చిన్నతనంలో వేసే దీపిటీ టీకా డిఫ్తీరియా నుండి రక్షణ కల్పిస్తుందని, చేతులు శుభ్రంగా కడుక్కోవడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా కూడా డిఫ్తీరియా రోగ వ్యాప్తిని నివారించ వచ్చునని సూచించారు. కోరింత దగ్గు (పెర్టుసిస్) లేదా ఊఫింగ్ కాఫ్ అనేది శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేసే ఒక అంటువ్యాధని, ముక్కు కారటం, తేలికపాటి జ్వరం, దగ్గుతో ప్రారంభమై కొన్ని వారాల తర్వాత ఊపిరి పీల్చుకునే సందర్భాల్లో హూపింగ్ శబ్దం రావచ్చునని, దగ్గుతోపాటు వికారం, వాంతులు, కొన్ని సందర్భాల్లో, పిల్లలు దగ్గినప్పుడు నీలం రంగులోకి మారవచ్చునని తెలిపారు. టీకాలు వేయని పిల్లలు మరియు వృద్ధులు, అలాగే గర్భిణీస్త్రీలు కోరింత దగ్గు బారిన పడవచ్చని, కోరింత దగ్గు రాకుండా ఉండటానికి డీపిటీ టీకాలు వేయడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కోరింత దగ్గు ఉన్న వారు యాంటీ బయాటిక్స్ తీసుకోవడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నివారించ్చవచ్చని, కోరింత దగ్గు ఉన్నవారు, లక్షణాలు ఉన్నంత వరకు ఇతరులకు దూరంగా ఉండాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చునని పేర్కొన్నారు. (టెటనస్ టాక్సాయిడ్) ధనుర్వాతం అనేది క్లాస్ట్రీడియం టెటాని అనే బాక్టీరియా వల్ల కలిగే ఒక ప్రాణాంతక వ్యాధి. ఇది కండరాల నొప్పులు ముఖ్యంగా దవడ కండరాలు పట్టేయడం దీనినే లాక్జా అని అంటారని, ఈ వ్యాధి వ్యక్తి నుండి వ్యక్తికి వ్యాపించదని, కానీ గాయాలు, చర్మం వంటి వాటి ద్వారా బాక్టీరియా శరీరంలోకి ప్రవేశించి వ్యాధి వ్యాప్తి జరుగుతుందని అన్నారు. దవడ కండరాలు బిగుసుకు పోయి నోరు తెరవడం లో ఇబ్బంది కలగడం, ఛాతీ, మెడ, ఉదర కండరాలు కూడా ప్రభావితమై ధనుస్సు వలె శరీరం వంపుకు దారి తీయడం జరుగుతుందన్నారు. కండరాలు బిగుసుకు పోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, జ్వరం, చెమటలు పట్టడం, తలనొప్పి, నీళ్ళు మ్రింగడంలో ఇబ్బంది, అధిక రక్తపోటు ఉంటాయని, నేల, మట్టి, లాలాజలం, మలంలో కూడా ఈ బాక్టీరియా ఉంటుందని తెలియజేశారు. ధనుర్వాతం ఒకరి నుంచి మరొకరికి సోకదని, ముఖ్యంగా మురికి, మలం లేదా లాలా జలంతో కలుషితమైన గాయాలతో నేల, మట్టి, మలంలో కూడా ఈ బాక్టీరియా ఉండి అంటు కలిగితే వ్యాధుల వ్యాప్తి జరిగి లక్షణాలు కనిపించడానికి 3 నుండి 21 రోజులు పట్టవచ్చునని పేర్కొన్నారు. గాయాలు తగిలితే, శుభ్రంగా కడిగి, చికిత్స చేసుకోవాలని, గాయాలు తగిలినప్పుడు ధనుర్వాతం వ్యాధి నివారణకై టీ టీ వాక్సిన్ తీసుకోవడం ఉత్తమం అని పేర్కొన్నారు. ఇప్పుడు జరుగుతున్న వాక్సినేషన్ల వలన విద్యార్థులకు ఆరోగ్యం వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని, ఎటువంటి అనారోగ్యం, ప్రాణనష్టం జరగదని హెల్త్ సూపర్వైజర్ కామరాజు తెలియజేశారు. ఏ ఎన్ ఎం రేవతి, ఆశాకార్యకర్త శివనాగలక్ష్మి, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డిఆర్ సి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం



## వరిలో సమగ్ర సస్యరక్షణ పాటించడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చు.

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఆగస్టు 21

వరదయ్యపాలెం మండలంలోని సంతవేలురు గ్రామంలో రైతులకుపియం ఆర్కేవివై పథకంలో భాగంగా డిఆర్ సి, తిరుపతి వారు శిక్షణా కార్యక్రమము నిర్వహించినారు . డిఆర్ సి వ్యవసాయ అధికారి K.V. శ్రీనివాస్ వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు రైతులు పాటించవలసిన విధానము గురించి వివరించినారు. రైతులు తప్పనిసరిగా రబీ పంటలో పాటించవలసిన నారు జాగ్రత్తలు అయిన నారు కొసలు త్రుంచి నాటడం, నారు మధ్యలో గుళికలు వాడడం, మొము పిప్పి సమస్యకు 25 రోజులనుంచి 5.సార్లు ట్రైచోగ్ కార్డుల విడుదల తేదీ, మిడ్ సీజన్ డ్రైనేజీ పాటించడం, లింగాకర్షక విరలు వాడడం, వెలుతురు ఎరలు వాడడం, పొలం పరిసుభ్రం పాటించడం, ఆఖరి అస్త్రంగానే పురుగు మందులు వాడడం గురించి వివరించినారు. మండల వ్యవసాయాధికారిణి శ్రీమతి గౌరి రైతులకు పిఎం ఓ యస్ కిట్లు, ఈ-క్రాప్ బుకింగ్ మరియు డిపార్ట్ మెంట్ రాయితీల గురించి వివరించినారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కవిత, భరత్, మహేష్, రైతులు పాల్గొన్నారు



# దౌర్జన్య దారుల నుంచి మా భూమిని కాపాడండి,



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని స్వాతంత్ర్యం వచ్చిన 79 ఏళ్లైనా బలహీన వర్గాలపై అణచివేతలు కొనసాగుతుండటం దురదృష్టకరం అని స్థానికులు వాపోతున్నారు. తొట్టంబేడు మండలం చేమూరు పంచాయతీ హరిజనవాడకు చెందిన మాదమాల వెంకటలక్ష్మి ఆవేదన ఈ విషయంలో చర్చనీయాంశమైంది. 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన భూసంపద పంపిణీ పథకంలో భాగంగా, రెవెన్యూ లెక్క దాఖలు సర్వే నెంబర్ 308-డి పరిధిలో ఒక ఎకరా 68 సెంట్ల మెట్టభూమి ఆమెకు కేటాయించబడింది. అప్పటి నుండి కష్టానికి అలవాటు పడిన వెంకటలక్ష్మి, తన కుటుంబ పోషణ కోసం ఉద్దు, ఉలవలు వంటి పంటలు సాగు చేస్తూ జీవనాధారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల తమిళనాడు రాష్ట్రానికి చెందిన రవి రాజు అనే వ్యక్తి, జెసిబి యంత్రాన్ని ఉపయోగించి భూమిలోని చెట్లను తొలగిస్తూ, దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నించాడని స్థానికులు ఆరోపించారు. ఈ చర్యతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలు వెంకటలక్ష్మి, సిపిఎం నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య ఆధ్వర్యంలో తొట్టంబేడు మండల తాసిల్దార్ పి. భారతికి వినతిపత్రం అందజేశారు. "ప్రభుత్వం ఇచ్చిన భూమిని కష్టపడి సాగు చేసుకుంటున్నాం. ఇప్పుడు ఒకరు అక్రమంగా దానిని లాక్కోవడానికి ప్రయత్నించడం చాలా అన్యాయం. ఎలాగైనా మా భూమిని కాపాడాలి" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ – "ఇప్పటికీ పేదల హక్కులను దోచుకునే ధోరణి కొనసాగడం సిగ్గుచేటు. బలహీన వర్గాలకు కేటాయించిన భూములను అక్రమ దారులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం అంగీకారించదగిన విషయం కాదు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో భారతి మాట్లాడుతూ %-% "ప్రభుత్వం పంపిణీ చేసిన భూమి హక్కులు ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోరు. దానిని ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. బాధితురాలికి పూర్తి న్యాయం జరుగుతుంది" అని హామీ ఇచ్చారు. ఈ సంఘటనతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇటువంటి దౌర్జన్య ప్రయత్నాలకు ప్రభుత్వం కఠిన హెచ్చరికలు జారీ చేయాలని కోరుతున్నారు. "పేదల చెమటతో పెరిగిన పంటను, కష్టార్జిత భూమిని కాపాడడం అధికార యంత్రాంగం బాధ్యత" అని పలువురు గ్రామస్థులు తెలిపారు. కర్మచారి సంఘాలు, పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కూడా ఈ సమస్యపై ఏకగ్రీవంగా స్పందిస్తూ, "దౌర్జన్య దారులకు అడ్డుకట్ట వేయకపోతే పేదల జీవనం నాశనం అవుతుంది" అని హెచ్చరించారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

## ఎఫ్.ఆర్.ఎస్ రద్దుచేయాలని నిరసన

కోట స్వర్ణసాగరం ఆగష్టు 21

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, ఎఫ్.ఆర్.ఎస్ రద్దుచేయాలని, మినీల జీఓ ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, గ్రాట్యూటీ జీఓలో మార్పులు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ %డ% హెల్పర్స్ యూనియన్(సిఐటియు) కోట మండలం ప్రాజెక్టు అధ్యక్షురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు, గురువారం సాయంత్రం తమ విధులను ముగించుకొని తహసీల్దార్ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ మల్లికార్జునరావుకు తమ డిమాండ్లను తెలుపుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కోట ప్రాజెక్ట్ అధ్యక్షురాలు విజయమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదని, ఈ కాలంలో పని భారం పెరిగిందన్నారు. 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారు. అయినా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచెయ్యటం లేదని, పోషణట్రాకరు, బాలసంజీవిని యాప్పు అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయటంలేదన్నారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో ఇంటర్ నెట్ సమస్య తీవ్రంగా ఉంది. కాని



అధికారులు లబ్ధిదారులు కు పోటోక్యాప్చర్, ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంగన్వాడీ సరుకులు అన్ని ఒక్కసారిగా రావటంలేదని నెట్ సిగ్నల్ లేకపోవడం, సర్వర్లు పనిచేయక పోవడంవలన లబ్ధిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, మినీలును మెయిన్ వర్కర్లు గామార్చుతూ జీవో ఇవ్వాలని, యాప్ లు కలిసి ఒక యాప్ గా మార్పు చేయాలని, ఎఫ్.ఆర్.ఎస్, ఇన్, అవుట్ రద్దు చేయాలని, సెంటరు నిర్వహణకు ట్యాబ్ లు ఇవ్వాలని 5జి నెట్ ఇవ్వాలని ప్రధాన మంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా అంగన్వాడీలు అప్పగించరాదన్నారు. గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్లు ప్రమోషన్ లకు గైడ్లైన్స్ రూపొందించాలని కోరుతున్నామని, ఎఫ్ ఆర్ ఎస్ ను వెంటనే రద్దు చేయాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అంగన్వాడీలకు కల్పిస్తామని హామీ ఇచ్చి, తీరా ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలకు అంగన్వాడీలను అనహర్హులు చేయడం ఎక్కడి న్యాయమన్నారు. కావున అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వెంటనే అంగన్వాడీ యూనియన్స్ ను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి వం-ర్కర్లు టీచర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల ధర్నా



### మద్దతిచ్చిన సీఐటీయూ

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగష్టు 21

రేణిగుంట మండలం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పట్టణ గాంధీ విగ్రహం కూడలి నందు మానవహారం నిర్వహించి తమ సమస్యల పరిష్కారానికి నిరసన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడి ప్రాజెక్ట్ కార్యదర్శి, ధనమ్మ మాట్లాడుతూ నేడు అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ డే ప్రకటించారని, అంగన్వాడి సమస్యలను పరిష్కరించకపోగా ఈరోజు బ్లాక్ డేటా నిరసిస్తున్నాం దీనికి సంబంధించి తమ న్యాయమైన డిమాండ్లను తెలిపారు. 1)అంగన్వాడీలకు వేతనం పెంచాలి, 2)ఎఫ్ ఆర్ సీ రద్దు, 3)అన్ని ఆప్ లు కలిపి ఒక ఆప్ చేయాలని, 4)ప్రభుత్వం ఇచ్చిన గ్రాట్యూటీజీఓ 1,50,000 వేల రూపాయలు మార్చి ఇవ్వాలి 5) మట్టి ఖర్చులు 20వేల రూపాయలు ఇవ్వాలి 6) ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు వర్తింప చేయాలి 7) కొత్త ట్యాబులిచ్చి 5జి నెట్ ఇవ్వాలి అనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటి నాయకులు ఓ వెంకటరమణ, ప్రాజెక్ట్ కార్యదర్శి ధనమ్మ, సెక్టర్ లీడర్ అంబిక, ప్రభ, పార్వతి, విజయ, కోమల, రాధా, ధరణి, విమల, భారతి, విజయ, కోకిల, ఐద్వా నాయకురాలు ఈశ్వరమ్మ, అదేవిధంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## లడ్డు పోటు అన్నదానం విస్తృత తనిఖీ నిర్వహించిన ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్



కాణిపాకం, ఆగస్టు 21 స్వర్ణ సాగరం

కాణిపాకం లడ్డు పోటు అన్నదానం విస్తృత తనిఖీలు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు గురువారం తిరుపతి దేవదాయ శాఖ ఆర్.జె.సి చంద్రశేఖర్ ఆజాద్ , దేవస్థానం లడ్డుపోటు, అన్నదాన భవనం నందు విస్తృత తనిఖీలు నిర్వహించారు, పులిహోర లడ్డును రుచిని పరిశీలించారు, అన్నదాన భవనం నందు భక్తులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డీఈవో సాగర్ బాబు ఏఈవోలు బి ఎల్ ఎన్ ప్రసాద్, హరి మాధవరెడ్డి, ధనంజయ, సూపర్డెంట్లు కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి



స్వర్ణ సాగరం -ఏర్పేడు :

అఖిలభారత అంగన్వాడిల యూనియన్ పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పేడు లోని వెంకటగిరి కూడాలి వద్ద అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ బ్లాక్ బ్యాడ్జీలతో అంగన్వాడి విత్ బ్లాక్ డే కార్యక్రమం ద్వారా మానవహారం, ధర్నా చేపట్టారు. తొలిత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని నినాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు భాగ్యమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని, సర్వేల కొరకు 5జి మొబైల్స్ ఇవ్వాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు. కే రంగయ్య, సిఐటియు మండల కార్యదర్శి షేక్ కరీముల్లా, రైతు సంఘం నాయకులు వెంకటాద్రి, అంగన్వాడి నాయకులు పాండురంగమ్మ లక్ష్మీ, హేమ, మీనా, అశోక్ రాణి, కవిత, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి చిత్రపటానికి వైఎస్సార్సీపీ నేతల నివాళులు



స్వర్ణ సాగరం- తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రజలకు ఆప్తుడిగా సేవలందించిన చెంచు రెడ్డి కర్మకాండ కార్యక్రమం సోమవారం తొట్టంబేడు మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే చెంచు రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, "ప్రజల మధ్య జీవించి, వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుడు చెంచు రెడ్డి" అని స్మరించుకున్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చెంచు రెడ్డి ప్రజా సేవా పంథా తమకు ఆదర్శమని, ఆయన చూపించిన మార్గంలో నడిచేందుకు కృషి చేస్తామని డాక్టర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్సీపీ మండల నాయకులు కూడా నివాళులర్పించారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై చెంచు రెడ్డి సేవలను గుర్తుచేసుకున్నారు. గ్రామీణ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని పలువురు వక్తలు ప్రశంసించారు. కర్మకాండ కార్యక్రమం సజావుగా సాగగా, చివరిగా అందరూ మ-రోసారి చెంచు రెడ్డి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి స్మృతివందనం చేశారు.

## విద్యాశాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసిన తిరపతి ఉపవిద్య శాఖ అధికారిణి ఇందిరాదేవి



స్వర్ణ సాగరం-ఏర్పేడు:-

మండల విద్యాశాఖ కార్యాలయాన్ని తిరుపతి ఉపవిద్యశాఖ అధికారిణిజి ఇందిరా దేవి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మండలంలో జరిగే విద్య కార్యక్రమాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో డ్రాప్ అవుట్స్ విద్యార్థుల సంఖ్య తగ్గేలా చూడాలని , ఆధార్ లేని పిల్లల వివరాలు ఆరా తీయడం జరిగింది. సిఆర్పిలకు సూచనలు సలహాలు అందించారు . ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి ప్రేమలత, దయాకర్ రావు ఆఫీసు సిబ్బంది సీఆర్పీలు వెంకట ముని ,సురేష్, గురు ప్రసాద్, మురళి ,మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## గణనాధుని సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంజయ్ కరోల్



కాణిపాకం, ఆగస్టు 21 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంజయ్ కరోల్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఏఈఓ లు ఎస్వి. కృష్ణారెడ్డి, బి .ఎల్. ఎన్. ప్రసాద్, .ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక , ఐరాల ఎమ్మార్వో, సూపర్డెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు. సీ.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్సై నరసింహులు, కోర్టు సిబ్బంది, ఉన్నారు.


# పింఛన్ల రద్దుపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వికలాంగుల నిరసన



స్వర్ణసాగరం -ఏర్పేడు :-

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పింఛన్ల రద్దుపై వికలాంగులు ఏర్పేడు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి షేక్ కరిముల్లా మాట్లాడుతూ ఏర్పేడు మండల వ్యాప్తంగా సుమారు 250 మంది వికలాంగులకు కూటమి ప్రభుత్వం కడుపు కొట్టిందని అన్నారు. గతంలో సదరన్ సర్టిఫికెట్లలో 60 నుండి 70 శాతం అంగవైకల్యం ఉన్నవారికి తిరిగి మరల ఈ ప్రభుత్వంలో ప్రస్తుత సర్టిఫికెట్లలో 10 నుండి 20 శాతం వరకు తగ్గించి ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. ఈ మధ్య కాలంలో ఇచ్చిన సదరం సర్టిఫికెట్లు మోసపూరితంగా ఉన్నాయనీ, వికలాంగులకు ఏమాత్రం పరీక్షలు నిర్వహించకుండా డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. పటిష్టంగా మరల వైకల్యం పరీక్షలు నిర్వహించి న్యాయబద్ధంగా వెంటనే వారందరికీ పెన్షన్లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా 30 వేల మంది అంగవైకల్యం ఉన్న పెన్షన్ దారులను కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రంగయ్య, రైతు సంఘం మండల కన్వీనర్ వెంకటాద్రి, వికలాంగులు పాల్గొన్నారు.

# సమగ్ర యాజమాన్యం రైతుకు ఇస్తుంది ఆదాయం




స్వర్ణ సాగరం ఓజిలి ఆగష్టు 21:

ఓజిలి మండలం గ్రద్ద గుంట గ్రామంలో పీఎం ఆర్కే వి వై పథకం కింద జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారిచే రైతు శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ సాగు పద్ధతుల్లో కానీ సస్యరక్షణ పద్ధతులలో కానీ సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే రైతులకు లాభదాయకంగా ఉంటుందని సూచించారు. కేవలం రసాయన ఎరువులు అనే వాడకుండా సేంద్రియ ఎరువులు జనుము జీలుగా వంటి పచ్చ రొట్టె ఎరువులు లేదా పచ్చి ఆకు ఎరువులు మరియు జీవన ఎరువులను కలిపి వాడినట్లయితే రైతుకు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. నేలకు సారం, భూమికి ఆరోగ్యం, ఆహార భద్రతతో పాటు,ఆదాయం పెరుగుతుందని తెలియజేశారు . ఈ కార్యక్రమములో గ్రద్దగుంట గ్రామ వ్యవసాయ సహాయకులు, దనదీప్ , జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ రవిప్రసాద్ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

## రానున్న స్థానిక ఎన్నికల లో బి ఆర్ ఎస్ దే విజయం

## ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు గోపివేంకన్న





స్వర్ణసాగరం డోర్నకల్ ఆగస్టు 21

బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి,డి ఎస్ రెడ్యానాయక్, 73వ జన్మదిన వేడుకలను డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామ బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోపివెంకన్న, నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోపి వెంకన్న మాట్లాడుతూ..నిత్యం ప్రజల మధ్య ఉంటూ 40 ఏళ్లగా ప్రజా సేవకుడు నియోజకవర్గ అభివృద్ధి చేసిన ప్రదాత జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి, డి ఎస్ రెడ్యానాయక్,మంత్రి అవుతారని జోష్యం చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు గెలిపించుకొని, డోర్నకల్ మండలం లో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామన్నారు. వారి వెంట ఫిరోజ్, తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్యే మురళీమోహన్ చొరవతో గొడుగుచింతలో ఆధార్ సెంటర్

## నేటి నుండి గొడుగుచింతలో ప్రజలకు అందుబాటులోకి ఆధార్ సెంటర్ సేవలు



ఐరాల, ఆగస్టు 21 స్వర్ణ సాగరం

ఐరాల,పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రజల అవసరాలకు, ప్రాధాన్యం ఇస్తూ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన స్వగ్రామమైన గొడుగు చింతలో ఆధార్ సెంటర్ సేవలు గురువారం నుండి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. చిత్తూరు డీఎల్డీఓ రవి కుమార్ ఆధ్వర్యంలో ఆధార్ సెంటర్ సేవలు అందుబాటులో వచ్చింది. ఆధార్ సెంటర్ సెంటర్ సేవలు అందుబాటులోకి రావడంతో ద్వారా ప్రజలు ఇకపై ఆధార్ సవరణలు, కొత్త కార్డుల జారీ, బయోమెట్రిక్ అప్డేట్స్ వంటి సేవలను గొడుగుచింత గ్రామంలోనే పొందే విధంగా ఉపయోగపడనుంది. ప్రజల సౌకర్యమే నా లక్ష్యమని, నా స్వగ్రామమైన గొడుగు చింతలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు కొంత వరకు తగ్గుతాయని నమ్ముతున్నా ప్రతి గ్రామం అభివృద్ధి చెందే వరకు నా కృషి ఆగదు అని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ మా సమస్యలను అర్థం చేసుకుని మా గ్రామంలోనే ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే మురళీమోహన్ కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, ఎప్పుడూ ప్రజలతోనే ఉంటూ, గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు అని గొడుగుచింత గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహనమ్మ, గుణశేఖర్, సుబ్రహ్మణ్యం మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్య ప్రముఖులకు ఆహ్వానం





కాణిపాకం, ఆగస్టు 21 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వామివారి బ్రహ్మోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి 2025 వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , జిల్లాలోని ప్రముఖులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక , పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్,మరియు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు , జిల్లా జెసి విద్యాధరి ఐఏఎస్ , ఇతర ముఖ్య అధికారులను కలిసి ఆహ్వాన పత్రికలు అందజేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది,



# పూతలపట్టులో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ భూమి పూజ





## రూ.60 లక్షల వ్యయంతో అన్న క్యాంటీన్ భవన నిర్మాణం

ఐరాల, ఆగస్ట్ 21 స్వర్ణ సాగరం

ఐరాల,పూతలపట్టులో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ శ్రీకారం చుట్టారు. గురువారం ఉదయం పూతలపట్టు మండల కేంద్రంలోని పోలీసు స్టేషను సమీపంలో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించబోయే నూతన అన్న క్యాంటీన్ భవనానికి పూతలపట్టు నియోజకవర్గం నాయకులతో కలిసి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ భూమి పూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చడం, నిరుపేదలకు అతి తక్కువ ధరకే శుభ్రమైన ఆహారం అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుఅన్న క్యాంటీన్లను స్థాపించడం జరిగిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు స్ఫూర్తితో 2014లో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలని తీర్చారనిఅన్నారు, పూతలపట్టు మండల



అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షుడు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లి మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాలెం మండల అధ్యక్షులు ఎన్.పి. ధరణి నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యంత్రాలతో స్వర్ణముఖినదికి తూట్లు

- డీసెల్టింగ్ మాటన ఇసుక దోపిడీ
- కలవకూరు టు చెన్నైకి అక్రమ ఇసుక రవాణా



పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు 21.

కూటమి పాలనలో ప్రకృతి సంపదను దోచేస్తూ ఆదాయ వనరులగా మార్చేసుకుంటున్న అధికార పార్టీ నేతల ఇసుక మాఫియా దోపిడీ స్వర్ణముఖి నదిలో రోజురోజుకు పేట్రేగిపోతుంది. నిబంధనను పట్టించుకోకుండా సీఎం చంద్రబాబు ఆదేశాలను బేఖాతరు చేస్తూ డీసెల్టింగ్ మాటన స్వర్ణముఖి నదిలోకి గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేసుకుని భారీ యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు చేపట్టి లారీలతో తిరుపతి, బెంగళూరు, చెన్నైకి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మండల కేంద్రానికి దూర ప్రాంతంలో ఉన్న కలవకూరు గ్రామం వద్ద స్వర్ణముఖినదిలో డీసెల్టింగ్ కు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈక్రమంలో పుల్లూరు గ్రామ సమీపంలో పాలచూరు సప్లై ఛానల్ వద్ద 1.92 హెక్టార్లు, దిగువ కలవకూరు వద్ద 1.821 హెక్టార్లు విస్తీర్ణంలో స్వర్ణముఖి నదిలో పైపొరను రోజువారి కూలీలతో త్రవ్వకాలు చేపట్టి అవసరాల నిమిత్తం తీసుకెళ్లేందుకు డి.ఎల్.ఎస్.సీ జిల్లా అధికారులు అనుమతులు మంజూరు చేశారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్ కూటమి నేతల అండతో ఆయా శాఖల అధికారులకు థాయిలాలు ఇచ్చి ఇసుక దోపిడీకి పాల్పడుతున్నట్లు స్థానికులు బాహాటకంగా ఆరోపిస్తున్నారు. స్వర్ణముఖి నదిలోకి లారీలు, టిప్పర్లు రాకపోకల కోసం గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేసుకొని నీటి ప్రవాహం కోసం గ్రావిల్ రోడ్డుకు కింద భాగంలో పైపులు ఏర్పాటు చేసి లారీలతో ఇసుక రవాణాకి అనుకూలంగా మార్చుకున్నారు. భారీ యంత్రాలతో నదిలో ఇసుక త్రవ్వకాలు చేపట్టి లారీలతో దూర ప్రాంత పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకోవడం విశేషం. రేయింబవళ్లు యంత్రాలతో స్వర్ణముఖినదిని కుళ్ళపొడుస్తూ ఇసుక దోపిడీ చేస్తుంటే ఇక్కడ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అధికార ధిక్కారంతో పలువురు కూటమినేతలు స్వర్ణముఖి నదిని ఆదాయ వనరుగా మార్చేసుకుని కోట్లు సంపాదిస్తున్నారు. భారీ యంత్రాలతో స్వర్ణముఖిలో త్రవ్వకాలు చేపట్టి అక్రమంగా ఇసుక తరలింపులపై ప్రశ్నించే స్థానిక రైతులను అధికారుల అండతో భయపెట్టి గొంతు నొక్కిస్తున్నారు.

**చెప్పేవన్నీ శ్రీరంగనీతులే......**అధికార పార్టీ నేతలంతా బహిరంగంగా చెప్పేవన్నీ శ్రీరంగనీతులే. నదుల్లో యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు చేపడితే ఉపేక్షించేది లేదంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు



ఇస్తారు. కానీ డీసెల్టింగ్ నిబంధనలు కాలరాసి పట్టపగలే స్వర్ణముఖి నదిలో భారీ యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు యదేచ్ఛగా చేపట్టి లారీలతో పట్టణాలకు తరలించి జేబులు నింపుకుంటున్నారు. కలవకూరు గ్రామ సమీపంలో స్వర్ణముఖి నదిలో డీసిల్టింగుకు మాత్రమే ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేసే అవకాశం లేదు. కానీ ఇసుక మాఫియా మాత్రం ఫేట్రేగిపోతూ యంత్రాలతో భూగర్భ జల మట్టం వరకు త్రవ్వకాలు చేస్తున్నారు.

**త్రాగు, సాగునీటికి కష్టాలు......**స్వర్ణముఖి నది తీర పరిసర ప్రాంతాల్లో నదికి ఇరువైపులా 15వేల ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు సాగునీరు, 20 గ్రామాలకు పైగా మంచినీటి పథకాలుకు త్రాగునీరు సరఫరా అవుతుంది. దాంతో ఇక్కడి ప్రజలందరికీ స్వర్ణముఖి నది జీవనాధారం. నదికి ఇరువైపులా వ్యవసాయ విద్యుత్ మోటార్ల కింద పదివేల ఎకరాలకు పైగా పలు రకాల పంటలు సాగు చేస్తున్నారు. స్వర్ణముఖి నది ఆధారంతో రెండు పంటల పండించే అన్నదాతలకు ఇసుక అక్రమ త్రవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా స్వర్ణముఖి నదిలో ఉన్న వ్యవసాయ బోర్డుల వద్ద కూడా యంత్రాలతో ఇసుక తోడయడంతో భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు వ్యవసాయ బోర్లకు అందడం లేదని రైతులు వాపోతున్నారు. అలాగే కొందరు ట్రాక్టర్ యజమానులు వ్యాపారులుగా మారి రేయింబవళ్లు తేడా లేకుండా ట్రాక్టర్లతో స్వర్ణముఖి నదిలోని ఇసుకను అక్రమ రవాణా చేసి లక్షలు సంపాదిస్తున్నారు. స్వర్ణముఖి నది నుండి అక్రమ ఇసుక రవాణా అరికట్టాల్సిన అధికారులు ఇక్కడ వ్యాపారులకు సహకరిస్తుండడం వల్ల వెంకటగిరి, శ్రీకాళహస్తి, నాయుడుపేట ప్రాంతాలకు చెందిన వ్యాపారులు ఇసుక అక్రమ రవాణా జోరుగా చేస్తున్నారు. ఇసుక త్రవ్వకాలతో రైతులకు పరిసర ప్రాంతాల ప్రజలకు తాగు సాగునీటికి కష్టాలు తప్పవని గ్రహించి వాహనాలను అడ్డుకున్నట్టున్నప్పటికీ స్థానిక అధికారులు తమకు పట్టదు అన్నట్లుగా వ్యవహరించడంపై పలు విమర్శలు చేస్తున్నారు.

**జగన్ ప్రభుత్వంలో ఇసుకరీచ్ లు రద్దు...**2019-24 గత జగన్ ప్రభుత్వంలో కలవకూరు, కప్పగుంటకండ్రిగ, తాల్వాయిపాడు గ్రామాల్లో మంజూరు చేసిన ఇసుకరీచులను అప్పటి అధికార పార్టీ నేతలే ఇక్కడ పరిస్థితులను హైకోర్టుకు విన్నవించారు. దాంతో రైతుల, ప్రజల సౌకర్యార్థం కోసం ఇసుకరీచ్చలను అప్పటి జగన్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రద్దు చేశారు. కానీ ప్రస్తుతం కూటమి నేతలు అధికారులు కనుసన్నలలో ట్రాక్టర్లు, లారీలతో ఇసుకను అక్రమంగా పట్టణాలకు తరలించి జేబులు నింపుకుంటున్నారు. రైతులు ప్రజల సంక్షేమం పట్టని కూటమి నేతల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

**పరిశీలించి చర్యలు తీసుకుంటాము శ్రీనివాసరావు ఏడి మైనింగ్.........**స్వర్ణముఖి నదిలో యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు చేపట్టడం చట్టరీత్యాభిరుద్ధం. కలవకూర వద్ద స్వర్ణముఖిలో పైపరును తొలగించడం కోసం డిసిల్టింగ్ పాయింట్ కు మాత్రమే ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసి ఉంది. నిబంధనలు మేరకు కూలీలచే ఇసుక తీసి అవసరాలు నిమిత్తం వినియోగించుకోవాలి. యంత్రాలతో త్రవ్వకాలు చేపట్టే విషయమై పరిశీలించి చర్యలు తీసుకుంటాము.





# నాయుడుపేట సాగర్ మాల రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 21.

నాయుడుపేట సాగరమాల రోడ్డు పనులను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతులు నాయుడుపేట ప్రాంతంలో సాగర్ మాల రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలియజేశారు. అలాగే రైతులకు చెల్లించాల్సిన భూ పరిహారం ఇప్పించేలా చూడాలని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, నాయుడుపేట తాసిల్దార్ రాజేంద్ర కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి డి చౌదరి,రైతులు సన్నారెడ్డి హరినాద్ రెడ్డి,కామిరెడ్డి విజయసారధి రెడ్డి,కామిరెడ్డి మధుసూదన్ రెడ్డి,నల్లారెడ్డి మధుసూదన్ రెడ్డి,ఎం భాస్కర్,కె. సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీకాళహస్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు శుభవార్త



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిశ్రీకాళహస్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి విద్యార్థినులు శ్రీకాళహస్తి నుండి కరకంబాడి మీదుగా తిరుపతికి బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై వెంటనే స్పందించిన శాసనసభ్యులు, శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి, విద్యార్థుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. శాసనసభ్యుల ఆదేశాల మేరకు ఆర్టీసీ డిపో మేనేజర్ మరియు సిబ్బంది సహకారంతో ఈరోజు ఉదయం 7 గంటలకు శ్రీకాళహస్తి నుండి కరకంబాడి మీదుగా ఇంజనీరింగ్ కళాశాలకు బస్సు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య ప్రారంభించారు.

# బంగారుపాళ్యం మండలం లో వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి సీఐ కత్తి శ్రీనివాస్



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 21

బంగారుపాళ్యం మండల పరిధిలో వినాయక మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని బంగారుపాళ్యం అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవినాయక ఉత్సవ మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ విధానంలో అనుమతులు పొందాలని తెలిపారు.ఆన్ లైన్ ద్వారా నిరభ్యంతర పత్రం పొందవచ్చన్నారు. ఆన్లైన్లో నిరభ్యంతర పత్రం పొందిన తర్వాత స్థానిక పోలీసులు మండప ప్రాంతాన్ని పరిశీలించి క్యూఆర్ కోడ్ తో అనుమతి జారీ చేస్తామని తెలిపారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ, పందిళ్ళు,మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీసు స్టేషన్ లో తెలపాలని,గుర్తింపు కార్డు నకలు కాఫీలు పోలీసు వారికి చూపించి అనుమతులు తీసుకోవాలన్నారు.ఊరేగింపు సమయంలో డిజే లు ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు మరియు భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా, ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు.

# సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 21



సచివాలయ సిబ్బంది బాధ్యతగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పురపాలకసంఘం పరిధిలోని ఇందిరాకాలని, శంఖవరం సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలతో వినయంగా మెలగాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలన్నారు. స్పందన, సీఎంవో కాల్‌సెంటర్, ఏఎంఎస్ అర్జీలకు సత్వరమే పరిష్కరింప చేయాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ఫీల్డ్ కు వెళ్ళేటప్పుడు మూమెంట్ రిజిస్టర్ నందు నమోదు చేసి వెళ్ళాలన్నారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని సిబ్బందికి హెచ్చరించారు.

# ట్రాఫిక్ నియంత్రణకు కదం తొక్కిన సీఐ ఎస్ జయచంద్ర



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 21

పట్టణంలో వాహనాలని తనిఖీ నిమిత్తం సీఐ ఎస్ జయచంద్ర ఆధ్వర్యంలో ఎస్సై నాగరాజు పోలీసు బృందంతో బజారు వీధి లోని తోపుడు బండ్లు, రోడ్లపై వ్యాపార నిర్వాహకులను క్రమబద్ధీరణకు కదం తొక్కారు. రోడ్డు పై క్రమబద్ధీకరణ వలన వాహన రాకపోకలు కి అడ్డు తొలగించడం కారణంగా రోడ్డు పై వ్యాపారం నిర్వహించుకునే తోపుడు బండ్లు మొదలైనవారికి మేలు జరిగే దిశగా ముందుకు వచ్చిన పట్టణ పోలీస్ వారికి పట్టణ ప్రజలుఅభినందించారు.

# అంగన్వాడీల ఆందోళన కార్యక్రమం

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఆగస్టు 21:-



చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి సచివాలయం ఎదుట గురువారం బైరెడ్డిపల్లి మండలం చెందిన అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. ప్రభుత్వం తమకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు విన్నవించినా అధికారులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# శ్రీకాళహస్తిలో 58వ వారపు శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, శ్రీకాళహస్తిలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 58వ వారపు శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం జరిగింది. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న జనసేన నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు పేట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి దినేష్, మనీ, నవీన్, ముని చంద్ర, చందు, సాయి, ముని కుమార్, రాజా, ముని, వీర మహిళ బత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అనేక మందికి అన్నదానం అందించబడింది. శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను అనుసరిస్తూ, సమాజ సేవలో పేట బ్రదర్స్ కృషి చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా భావించి, ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడటమే లక్ష్యంగా పేట బ్రదర్స్ కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు.

# అసత్య ప్రచారం అంటూ.. కృపాలక్ష్మి

# అభయమిచ్చారంటూ ఆనగంటి హరికృష్ణ..

## -గంగాధర నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వ్యవహారంలో మతలబు ..?

శ్రీ రంగరాజపురం: స్వర్ణ సాగరం: (ఆగస్టు 21)

గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపికి , పులివెందుల నియోజకవర్గం ఎంతో, అంతే ఎత్తున గెలిచే అవకాశం ఉన్న నియోజకవర్గం లో ఇది ఒకటి.అలాంటి నియోజకవర్గంలో నేడు ఇన్చార్జి వ్యవహారం రోజుకొక్క ... రీతిలో వస్తున్న పత్రికా కథనాలతో నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు దిక్కుతోచని విధంగా నిస్సహాయ స్థితిలో నిమగ్నమై ఉన్నారు.

**మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి ...**
**నిరాశ తప్పదంటూ ఒక వర్గ ప్రచారం..?**

మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి గత సాధారణ ఎన్నికలకు మునుపు గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థిత్వం వ్యవహారంలో ఆఖరి వరకు టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో అధిష్టానం నారాయణస్వామికి ఎంపీగా వెళ్లాలని సూచించింది. ఒకానొక దశలో నియోజకవర్గ నేతలంతా నారాయణస్వామి ఎంపీగా అభ్యర్థిత్వం వస్తుందనుకున్నారు. తదనంతరం నారాయణస్వామి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వద్ద తన శాయ శక్తుల ప్రదర్శించి ,ఆఖరకు తన కుమార్తె అయిన కృపా లక్ష్మికి టికెట్ ఇప్పించుకోవడంలో సఫలమయ్యాడు. అప్పటికే నారాయణస్వామికి టికెట్ ఇస్తే ఆయనపై ఉన్న అసమ్మతి వల్ల ఓడిపోవడం జరుగుతుందని... మాజీ ఎంపీ జ్ఞానేంద్ర రెడ్డి, తదితర నియోజకవర్గంనేతలు,మాజీ ప్రజా ప్రతినిధులు, బహిరంగంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి దగ్గర వాపోవడం జరిగింది. ఇదంతా గమనించిన మాజీమంత్రి పెద్దిరెడ్డి తన అనుచరుడుగా ఉన్న నూక తోటి రాజేష్ ను అభ్యర్థితం ఖరారు చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సమీకరణ నేపథ్యంలో చాకచకంగా నారాయణస్వామి తన వారసురాలకు టికెట్ దక్కించుకున్నారు .ఆయనకు తన సామాజిక వర్గం నుంచే కాక, రెడ్డి సామాజిక వర్గం నుంచి భారీ స్థాయిలో తిరుగుబాటు చోటు చేసుకుంది.


**కృపా లక్ష్మి... కి టికెట్ ఖరారు కావడంతో నే ఓటమిని అంగీకరించిన నాయకులు..**

నారాయణస్వామి వారసురాలుగా కృపా లక్ష్మి టికెట్ దక్కించుకొని వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా రంగంలోకి దిగింది. కానీ నారాయణస్వామి పై అప్పటికి తీవ్ర వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో... రెడ్డి, దళితుల సామాజిక వర్గం నుంచి భారీ వ్యతిరేకత పోగు చేసుకుంది. ఈ వ్యతిరేకతను సమన్వయం చేయాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మిథున్ రెడ్డికి బాధ్యత అప్పగించారు. వెంటనే మిథున్ రెడ్డి చొరవ తీసుకొని నియోజకవర్గ నేతలను కలిసి మెలిసి పనిచేయాలని సూచించారు. కానీ మిథున్ రెడ్డి ముందు అందరూ వంట పట్టించుకున్నా... సరాసరి పోలింగ్ బూతుల వద్ద చేతులెత్తేశారు.

**వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గా... కృపా లక్ష్మీనా.... లేక హరికృష్ణనా... సందిగ్ధంలో నియోజకవర్గ నేతలు కార్యకర్తలు...?**

ఇప్పటికే గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గా కృపా లక్ష్మి వ్యవహరిస్తోంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర ఘనమైన గుమ్మడి కుతూహలమ్మ వారసుడిగా ఆనగంటి హరికృష్ణకు బహిరంగ మద్దతు ఇవ్వడం ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

గత ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి పట్టున్న నియోజకవర్గంలో ఓటమి కీ కారణమైన నేతలను పక్కన పెట్టాలని అధిష్టానం నుంచి సూచనలు వచ్చినట్లు సమాచారం. దీంతో చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో నియోజకవర్గ ంలో పట్టున్న గుమ్మడి కుతూహలమ్మ తనయుడు ఆనగంటి హరికృష్ణ వారి వద్ద తన చాక చక్యత ప్రదర్శించి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుడుగా, ఇప్పటికే నియోజకవర్గం లో తిష్ట వేశారు. వైఎస్ఆర్సిపి చిత్తూరు ఇంచార్జ్ ఎం సి విజయనంద్ రెడ్డి ఆశీస్సులతో గత ఆరు నెలలుగా నియోజకవర్గంలోని నేతల ఆహ్వానం మేరకు పూజలు, పురస్కారాలు, పెళ్లిళ్లు , బాణా భజంత్రీలు, ఉత్సవాలు, పేరంటాలలో పాల్గొంటూ... వస్తున్న నేపథ్యంలో... ఇటీవల కొన్ని పత్రికల్లో నియోజకవర్గ ఇన్చార్జిగా హరికృష్ణ అంటూ కథనాలు రావడం జరిగింది. దీంతో నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న కృపా లక్ష్మి.. గురువారం విలేకరుల సమావేశంలో పాల్గొని ఇది అసత్య ప్రచారం అంటూ... దీనంతటిని ఖండించాలని... మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి వద్ద ప్రాధేయపడ్డారు. కానీ వారు ప్రెస్ మీట్ కు ససేమెరా అనడంతో కృపా లక్ష్మి తన నివాసంలోని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసుకుని ఖండించారు. త్వరలో నియోజకవర్గ కొత్త ఇన్చార్జిగా హరికృష్ణ రంగ ప్రవేశం ఉంటుందని... రాష్ట్రస్థాయి నేతల నుంచి వార్తలు వస్తుండటంతో, నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు బహిరంగంగా చర్చల ద్వారా తెలుస్తోంది. వేచి చూద్దాం... అధిష్టానం ఏ మేరకు సంధిస్తుందో... అంటూ నియోజకవర్గ కార్యకర్తలు సమాలోచనలు పడ్డారు.




## శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.26,000 కనీస వేతనం అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాళహస్తిలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గురువారంనాడు సిఐటియు మరియు ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెరుగుతున్న నిత్యావసర ధరల దృష్ట్యా రూ.26,000 కనీస వేతనం అవసరమని వారు నొక్కి చెప్పారు. ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సంక్షేమ పథకాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. 5జీ మొబైల్ ఫోన్లు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు, మరియు గ్రాట్యుటీ వంటివి కల్పించాలని కూడా వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీ పెనగడం గురవయ్య, శ్రీ గంధం మణి, శ్రీ గురునాథం, శ్రీమతి రేవతి, ఐఎఫ్టియూ నాయకురాలు శ్రీమతి భారతి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఇన్చార్జిగా కృపాలక్ష్మినే..

### -ఎసి సెల్ అధ్యక్షుడు శ్యామ్




శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: (ఆగస్టు 21)

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా కృపా లక్ష్మి అని నియోజకవర్గ ఏసీ సెల్ అధ్యక్షులు శ్యామ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులతో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న కథనాలలో ఎటువంటి నిజం లేదన్నారు. అధిష్టానం ఏ మేరకు నియామకం చేస్తుందో వారినే పార్టీ అభ్యర్థిగా గుర్తుంచుకుందాం... అంటూ ఆమెకు మద్దతు పలికారు. ప్రస్తుతం వస్తున్న కథనాలలో ఎటువంటి నిజం లేదు... నాయకుల గ్రహించి ఇలాంటి కథనాలకు స్పందించడం మానుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కృపాలక్ష్మి నియోజకవర్గం నాయకులకు అండగా ఉంటూ, నేతలను, కార్యకర్తలను ,ప్రజా ప్రతినిధులను కలుపుకుపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత బ్యూటీషియన్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి, పానగల్ రాస్ మహిళా వాణి కార్యాలయం నందు నేడు రాస్ - జన శిక్షణా సంస్థాన్ ఆధ్వర్యంలో ఉచిత బ్యూటీషియన్ శిక్షణా కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జన శిక్షణా సంస్థాన్ డైరెక్టర్ డాక్టర్ ఎం మోహన్ ప్రసంగించారు. జె ఎస్ ఎస్ ద్వారా ప్రతి సంవత్సరం 90 బ్యాచులకు ఉచిత వృత్తి శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం ద్వారా సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే నేడు ఉచిత బ్యూటీషియన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఏదో ఒక చేతివృత్తిలో నైపుణ్యం కలిగి ఉండటం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆదాయ మార్గాలను తెలియజేస్తామని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి బ్యాంకుల ద్వారా అనుసంధానం చేసి ఆర్థికంగా స్థిరపడేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కావున, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణా సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, మీనా, రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, వినోద్, ముఖేష్,



శబ్బ, మీనా, రాజశేఖర్, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు చేతివృత్తుల శిక్షణ ఎంతో కీలకమని, దీని ద్వారా వారు ఆర్థికంగా స్థిరపడటమే కాకుండా, సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందగలరని డాక్టర్ మోహన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని, మహిళలు ఆర్థికంగా స్వతంత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. జెఎస్ఎస్ ద్వారా అందించబడే శిక్షణా కార్యక్రమాలు నాణ్యమైనవి మరియు ఉద్యోగ అవకాశాలను కల్పించేవిగా ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందడం ద్వారా తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలబడగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు పొదుపు సంఘాల సభ్యులు మహిళలకు ప్రోత్సాహాన్ని అందించారు.

## తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం త్రివిక్రమ్, నాగచైతన్య హైదరాబాద్ కు ప్రయాణం





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ప్రముఖ సినీ దర్శకులు శ్రీ త్రివిక్రమ్ శ్రీనివాస్ తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం హైదరాబాద్ కు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు అందజేసి వీడ్కోలు పలికారు. యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య కూడా తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం హైదరాబాద్ కు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆయనను కూడా మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంజూరు చక్రధర్ జనసేన పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇరువురి అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అంజూరు చక్రధర్ మాట్లాడుతూ, త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలను ఎంతగానో ఆదరిస్తున్నామని, ఆయన దర్శకత్వ ప్రతిభను అభినందిస్తున్నామని తెలిపారు. అక్కినేని నాగచైతన్య నటన కూడా చాలా బాగుంటుందని, ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఇరువురితోను కొద్దిసేపు సౌహార్ద సంభాషణ జరిగింది. భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలతో ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు.



## శ్రీకాళహస్తిలో మితిమీరుతున్న దొంగల ఆగడాలు,




స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తి పట్టణంలో దొంగల ఆగడాలు విస్తరిస్తూ ప్రజల్లో తీవ్ర భయం, ఆందోళన నెలకొంది. రాత్రివేళల్లో ఇళ్లలోకి చొరబడి, రోడ్లపై పార్క్ చేసిన వాహనాలను లక్ష్యంగా చేసుకుని వస్తువులు ఎత్తుకుపోతున్న సంఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి.వారం రోజుల క్రితం ఎస్ డి కె నగర్‌లో ఒక పేదవాడి ఇంట్లోకి దొంగలు చొరబడి రెండు పొట్టేలను దొంగిలించారు. పొట్టేలే జీవనాధారమని ఆ కుటుంబం వేదన వ్యక్తం చేస్తోంది. అదే సమయంలో నిలబెట్టిన ఒక ట్రాక్టర్‌ను టార్గెట్ చేసిన దొంగలు, బ్యాటరీ బాక్స్ ధ్వంసం చేసి ట్రాక్టర్ బ్యాటరీను ఎత్తుకుపోయారు. దీంతో యజమాని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం ు రాత్రివేళల్లో పట్టణంలో పోలీస్ బీట్లు కనీసం కనిపించడంలేదని, దాంతో దొంగలు మరింత దారుణంగా రెచ్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న దొంగతనాలే కాదు, భవిష్యత్తులో పెద్ద నష్టాలకు కూడా గురయ్యే పరిస్థితి ఉందని భయపడుతున్నారు."దొంగలు ఎవరు, ఎక్కడి నుంచి వస్తున్నారు అన్నది పట్టించుకోకపోతే ప్రజల ఆస్తి, ప్రాణాలకు ముప్పు తప్పదు. ఇంత జరుగుతున్నా పోలీసులు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది" అని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల భద్రత కోసం రాత్రివేళల్లో క్రమం తప్పకుండా నైట్ బీట్లు ఏర్పాటు చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పర్యవేక్షించాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇకనైనా పోలీసులు అప్రమత్తమై, దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# హన్సికపై విడాకుల రూమర్స్.. ఆమె రియాక్షన్ ఎలా ఉందంటే!

ఇటీవల హీరోయిన్ హన్సిక మోత్వానిపై వ్యక్తిగత జీవితంపై కొద్ది రోజులుగా చర్చ నడుస్తోంది. ఆమె త్వరలోనే విడాకులు తీసుకోబోతున్నారంటూ కథనాలు వస్తున్నాయి. ఈ నెల ఆగస్టు 9న తన పుట్టినరోజు సందర్భంగా చేసిన పోస్ట్ ఈ వార్తలకు మరింత బలం చేకూర్చుతోంది. ఈ ఏడాది తనకు చాలా స్పెషల్ అని..ఎన్నో పాఠాలు నేర్పిందంటూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ చేసింది. కాగా సోహల్‌కు ఇది రెండో పెళ్లి కావడంతో మనస్పర్థలు వచ్చాయని సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలైంది. దీంతో ఆమె తన తల్లి వద్దనే ఉంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. తాజాగా హన్సికి మోత్వానీ ఇండోనేషియాలోని బాలిలో చిల్ అవుతూ కనిపించింది. తన ఫ్రెండ్‌తో కలిసి వేకేషన్ ఎంజాయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా తన పర్సనల్ లైఫ్‌పై వస్తున్న వార్తలు చూసి నవ్వుతూ కనిపించింది. తన వ్యక్తిగత జీవితంపై నెటిజన్స్ కామెంట్స్ చూస్తూ నవ్వుతున్న వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. నా జీవితంపై ప్రజల అభిప్రాయాన్ని నేను చదివినప్పుడు అంటూ ఆ వీడియోకు క్యాప్షన్ రాసుకొచ్చింది. ఈ వీడియోతో తనపై వస్తున్న రూమర్స్‌కు చెక్ పెట్టేసినట్టే కనిపిస్తోంది. అయితే విడాకుల రూమర్స్‌పై ఇప్పటివరకు హన్సిక కానీ, ఆమె భర్త సోహెల్ కూడా స్పందించలేదు. తన ఇన్‌స్టా అకౌంట్ నుంచి హన్సిక పెళ్లి ఫోటోలు, వీడియోలు డిలీట్ చేయడంతో రూమర్స్ మొదలయ్యాయి. కాగా.. 2022 డిసెంబర్‌లో హన్సిక తన ప్రియుడు సోహైల్‌ని వివాహం చేసుకుంది. సోహల్‌కు ఇది రెండో పెళ్లి. హన్సిక స్నేహితురాలితో ఆయనకు ఇంతకుముందే పెళ్లై విడాకులు తీసుకున్నాడు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో

# షారుఖ్ టెన్షన్ తగ్గించిన ఆర్యన్



బాలీవుడ్ స్టార్ హీరోలకు వారసత్వం అంతగా కలిసి రావడం లేదనేది వాస్తవం. అమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ వరస ఫెయిల్యూర్స్ తో సతమతమవుతున్నాడు. నెక్స్ట్ సినిమాకు బయ్యర్లు లేక మళ్ళీ ఓటిటికి వెళ్లే ఆలోచనలో ఉన్నారట. సైఫ్ అలీ ఖాన్ వారసుడు ఇబ్రహీం అలీ ఖాన్ ది సైతం ఇదే సమస్య. ఫ్లాపుల సంగతి పక్కనపెడితే కనీసం యావరేజ్ అనిపించుకునేలా నటించలేకపోతున్నారు. అమితాబ్ బచ్చన్ అంతటి లెజెండరీ స్టార్ కు ఈ తిప్పలు తప్పలేదు. అభిషేక్ బచ్చన్ ఎంత మంచి నటుడు అయినా టాప్ లీగ్ లోకి వెళ్లలేకపోయాడు. తనకంటూ ఫాలోయింగ్ ఏర్పరుచుకోలేదు.ఇప్పుడు షారుఖ్ ఖాన్ వంతు వచ్చింది. కొడుకు ఆర్యన్ ఖాన్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. తన డైరెక్షన్ లో రూపొందిన బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ వెబ్ సిరీస్ సెప్టెంబర్ లో రిలీజ్ కానుంది. తాజాగా ట్రైలర్ లాంచ్ జరిగింది. కంటెంట్ చూసిన విమర్శకులు ఆశ్చర్యపోతున్నారు. ఒకప్పుడు నార్కోటిక్స్ కేసులో జైలుకు వెళ్లొచ్చిన కుర్రాడు ఇతనేనా అంటూ షాక్ అవుతున్నారు. హిందీ పరిశ్రమలో ఉన్న గుడ్ అండ్ బ్యాడ్ ని ఈ సిరీస్ ద్వారా ఆర్యన్ ఖాన్ చూపించబోతున్నాడు. ఇతని పనితనాన్ని మెచ్చుకున్న సల్మాన్ ఖాన్, రణ్వీర్ సింగ్ స్పెషల్ క్యామియోలు చేయడం అంచనాలు పెంచుతోంది. ఒకప్పుడు ఇదే ఆర్యన్ వల్ల తప్పు చేసినా చేయకపోయినా కారాగారంలో చూడాల్సి వచ్చి నరకం అనుభవించిన షారుఖ్ ఖాన్ కి ఇప్పుడు పుత్రోత్సాహం దక్కేలా ఉంది. రిలీజ్ వచ్చే నెల కాబట్టి ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రూపం, గొంతు తండ్రి పోలికలను పుణికి పుచ్చుకున్న ఆర్యన్ ఖాన్ కు నటన కంటే దర్శకత్వం మీదే ఎక్కువ మక్కువట. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కొడుకు జేసన్ సంజయ్ సైతం ఇదే తరహాలో సందీప్ కిషన్ ని హీరోగా పెట్టి ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. జూనియర్ పవన్ అకీరా నందన్ కూడా యాక్టింగ్ కంటే మ్యూజిక్ మీద ఎక్కువ మక్కువ చూపించడం ఈ మధ్య చూస్తున్నాం.

# చిరుత హీరోయిన్ నేహాశర్మ నయా యాంగిల్..



చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉంటూ అందరిలో జోష్ నింపుతోంది. నేహా శర్మ పోస్ట్ చేసే గ్లామరస్ ఫోటోలు నెట్టింట ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో నిలుస్తుంటాయి. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఓ లీడింగ్ ఓటీటీ ప్లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నాయి. మరి అజయ్ దేవ్‌గన్ టీం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెరిగిపోతుంది.



# ఎందరో నటులది అదే పరిస్థితి

చిత్రసీమలో కష్టపడి పనిచేస్తేనే అవకాశాలు లభిస్తాయని అంటోంది బాలీవుడ్ కథానాయిక వామికా గబ్బి. వైవిధ్యమైన కథలతో ప్రయాణం చేస్తున్న ఈమె.. ఇటీవలే 'భూల్ చుక్ మాఫ్' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది. ప్రస్తుతం అడివి శేష్ సరసన 'జీ 2'తో బిజీగా గడుపుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వామిక తను ఎంచుకొనే పాత్రలు, సవాళ్ల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "చిత్రసీమలో ఎంత కష్టపడి పనిచేసినా.. పరిస్థితులు అన్యాయంగా మనకు అనుకూలంగా ఉండవని కొన్నేళ్ల తర్వాత తెలుసుకున్నా. ఇక్కడ ఇలాగే ఉంటుందని అర్థం చేసుకున్నా. ఎందుకంటే కొంతమందికి కష్టపడకుండానే అవకాశాలు వరుస కడుతుంటాయి. మరికొందరికి ఆ అవకాశాలు లభించాలంటే చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. నేను కూడా కష్టపడి పనిచేయాలని.. అప్పుడే అవకాశాల్ని పొందగలనని అర్థమైంది. ప్రస్తుతం ఈ దిశగానే అడుగులు వేస్తూ దాని కోసం కృషి చేయడం ప్రారంభించాను". "ఇన్నేళ్ల నా సినీ ప్రయాణంలో నేనెప్పుడూ పూర్తి స్థాయి కామెడీ చిత్రాల్లో నటించలేదు. అందుకే ఇటీవలే విడుదలై 'భూల్ చుక్ మాఫ్'లో చాలా సవాళ్లు ఎదుర్కొన్నా. నేను నటించిన 'ఖుఫియా' కూడా సవాలుతో కూడుకున్న చిత్రమే. ఇందులో నేను తల్లిగా నటించాను. చిన్నప్పుడు ఒక తల్లి తన బిడ్డ పట్ల ఎలా ప్రవర్తిస్తుందో ఎంత ప్రేమగా ఉంటుందో నాకు తెలియదు. అందుకే ఆ పాత్రలో ఎలా నటించాలో అర్థమయ్యేది కాదు. అప్పుడు మా అమ్మ, అమ్మమ్మ, అత్తతో మాట్లాడి వారి అనుభవాల్ని తెలుసుకున్నా. నా కెరీర్‌లో అత్యంత సవాలుతో కూడిన పాత్ర ఇదే".



# విశ్వంభర టీమ్‌లో పెరుగుతున్న టెన్షన్..

ఒకప్పుడు విజువల్ ఎఫెక్ట్స్ గ్రాఫిక్స్ అన్నా హాలీవుడ్ సినిమాలే గుర్తొచ్చేవి. కానీ ఇప్పుడు భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు సినీ పరిశ్రమ గొప్పగా ముందుకు సాగుతోంది. ఎస్.ఎస్. రాజమౌళి, నాగ్ అశ్విన్, ప్రశాంత్ వర్మ లాంటి దర్శకులు అత్యాధునిక గ్రాఫిక్స్‌తో ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని అందిస్తున్నారు. అయితే అందరూ విజయవంతం కాలేరు. కొన్ని చిత్రాలు విజువల్ ఎఫెక్ట్స్ పరంగా నిరాశపరిచాయి. ప్రభాస్ నటించిన "ఆదిపురుష్" చిత్రం తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. కథ బలంగా ఉన్నప్పటికీ, తక్కువ నాణ్యత గల గ్రాఫిక్స్ వల్లే సినిమాకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇదే తరహాలో పవన్ కళ్యాణ్ నటించిన "హరిహర వీరమల్లు" కూడా గ్రాఫిక్స్ పరంగా విమర్శలకు గురైంది. ప్రేక్షకులు సినిమా కథపై ఆసక్తి చూపినా, గ్రాఫిక్స్‌లో నాణ్యత లేకపోవడం వల్ల నెగెటివ్ రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్‌గా విడుదలైన ఎన్టీఆర్, హృతిక్ రోషన్ నటించిన వార్ 2 టీజర్ కూడా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ లుక్, గ్రాఫిక్స్ క్వాలిటీపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగింది. గ్రాఫిక్స్ అనేది ఇప్పుడు కేవలం స్పెషల్ అట్రాక్షన్ కాదు, అది సినిమా విజయంలో కీలక అంశంగా మారింది. ఇక ఇప్పుడు అందరి దృష్టి మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర చిత్రంపై ఉంది. జానపద నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు మల్లిడి వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో దాదాపు 70 శాతం విజువల్ ఎఫెక్ట్స్ ఉండబోతున్నాయని చిత్రబృందం ఇప్పటికే వెల్లడించింది. అయితే విడుదలైన టీజర్‌కు నెగెటివ్ రెస్పాన్స్ వచ్చిన నేపథ్యంలో అభిమానుల్లో ఆందోళన మొదలైంది. టీజర్‌లోని గ్రాఫిక్స్ క్వాలిటీ ఆశించిన స్థాయిలో లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. "హరిహర వీరమల్లు", "వార్ 2" లాంటి చిత్రాలు ఎదుర్కొన్న విమర్శలు ఇప్పుడు "విశ్వంభర"కి వార్నింగ్ బెల్ లా మారాయి. ఈ సినిమా విజయం, గ్రాఫిక్స్ క్వాలిటీపై చాలా ఆధారపడి ఉంటుంది. దర్శకుడు వశిష్ఠ ఈ విషయంలో ఎంత మేర జాగ్రత్తలు తీసుకుంటారో, ప్రేక్షకుల అంచనాలను ఎంతవరకూ అందుకుంటారో చూడాలి.